
సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలో ఆలూరి కార్తీక్‌కు రూ.18000విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మంజూరైంది. ఆదివారం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చొరవతో ఈ చెక్కు మంజూరు కాగా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాంబరాజు చంద్రయ్య అధ్వర్యంలో బాధితుడికి అందజేశారు. జెడ్పీ చైర్మన్లు పుట్ట మధుకర్, జక్కు శ్రీ హర్షిణీ రాకేష్ ఆదేశాల మేరకు చెక్కు విడుదలైందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇనుముల సువర్ణ మల్లేష్, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముదురుకోళ్ల రవి, యూత్ అధ్యక్షులు రామగిరి రాజు, జంగపల్లి రాజయ్య, అందే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఆవు మృత్యువాత



నవతెలంగాణ- ఏటూరునాగారం ఐటీడీఏ

విద్యుద్ఘాతంతో ఆవు మృత్యువాత పడిన సంఘటన మండలంలోని శివాపూర్‌లో ఆదివారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... శివాపూర్‌లో నక్కల రాజుకు చెందిన ఆవు మేత కోసం వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఎర్త్ పాయింట్ సరిగా లేక దానికి తగిలి మృత్యువాతపడింది. తనకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు నక్కల రాజు కోరారు.



మోడీ వ్యాఖ్యలపై...

ఎమ్మెల్యే చల్లా ఆగ్రహం..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పరకాల నియోజకవర్గంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను తామే ఏర్పాటు చేశామని ప్రధాని మోడీ పేర్కొనడం సిగ్గుచేటని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. టెక్స్‌టైల్ పార్క్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ ఏర్పాటుచేశారని స్పష్టం చేస్తూ ఆదివారం ప్రకటన విడుదల చేశారు. కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమకు ప్రత్యేక నిధులు, స్థానం కల్పిస్తామని ప్రగల్భాలు పలికిన రాష్ట్ర బీజేపీ నాయకులు మోడీ నోటి వెంట ఆ మాటే రాలేదని ఎద్దేవాచేశారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫాక్టరీ ఏర్పాటుచేస్తామని చెప్పి పాత బోగీలకు ప్యాచులు వేసే ఫాక్టరీకి శంఖుస్థాపన చేశారని అన్నారు. నియోజకవర్గం మీదుగా చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ హైవేతో నియోజకవర్గ రైతులకు అపార నష్టం వాటిల్లుతోందన్నారు. దీంతో రైతులంతా రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ బాధితులతో సంప్రదింపులు జరపకుండా శంఖుస్థాపన చేయడం సరికాదన్నారు. ఈ నిర్మాణం వళ్ళ అదానీ, అంబానీలకే మాత్రమే లాభమని అన్నారు. మార్కెట్ విలువలో ఎకరానికి 1 కోటి నుండి 3 కోట్ల వరకు విలువచేసే భూములను రైతులు కోల్పోతుంటే రాష్ట్ర బీజేపీ నాయకులు, కాంగ్రెస్ నాయకుల్లో కనీసం చలనం లేదని అన్నారు. ఢిల్లీలో ఉన్న మంత్రులకు ప్రత్యేకంగా కలిసి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం ఏర్పాటు నిలిపివేయాలని వినతి చేసుకున్న కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందన్నారు. రైతులకు ఎలాంటి అవసరానికి పనికి రాని ఈ రోడ్డు నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితిలో చేపట్టనివ్వమని అన్నారు. కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుచేయడం కోసం తాను రెండు నెలలు భూసేకరణకు కష్టపడితే రైతులకు మాయ మాటలు చెప్పి తప్పుదోవ పట్టించారన్నారు. వస్త్ర పరిశ్రమని ఆపాలని చూసిన బిజెపి,కాంగ్రెస్ నాయకులు నేడు ఎక్కడికిపోయారని ప్రశ్నించారు. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటులో ఎకరాకు రూ.3 లక్షలు మార్కెట్ లో ఉంటె సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ చొరవతో ఎకరాకు రూ.10 లక్షలు, 100 గజాల స్థలం నష్ట పరిహారంగా చెల్లించి రైతులను ఆదుకున్నామన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువకు మూడు రెట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ప్రధాని మోడీ ధనికులకు రూ.12 లక్షల కోట్లు మాఫీ చేశారని, కానీ, రైతులకు న్యాయం చేయడానికి మనసు రావడంలేదన్నారు. ప్రధాని మోడీకి ఈడీ, సీబీఐ అండగా ఉంటే తమకు తెలంగాణ ప్రజలు అండగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ కేవలం కేసీఆర్‌ను తిట్టడానికి, ఇంత సమయం, అంత ఖర్చు చేసి, వరంగల్ దాకా వచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణకు ఏమి చేశారో ? వరంగల్‌కు ఏమి చేశారో ? చెప్పకుండా కేసీఆర్‌ని తిడతారా? అంటూ నిలదీశారు.



ఘనంగా ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క 51వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కష్ణ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటకష్ణ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో అత్యున్నత హోదాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, మండల ఇన్‌చార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సీనియర్ నాయకులు సూరపనేని నాగేశ్వర్ రావు, ఎస్.సి. సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సారయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి, మండల ఉపాధ్యక్షులు తేళ్ల హరిప్రసాద్, ఎంపీటీసీ చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.




సంజీవరావుకు ఘన సత్కారం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళా వేదిక హైదరాబాద్ శాఖ ఆదివారం నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో భూపాలపల్లి సాహితీ వేత్త కొలుగూరి సంజీవరావుకు జాతీయ పురస్కారం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి 200మంది కవులు పాల్గొనగా తెలంగాణ అకాడమీ చైర్మన్ గౌరీ శంకర్, ప్రొఫెసర్ కిశోర్ రెడ్డిశ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ పాల్గొని సత్కరించారు. శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో పూలమాల, శాలువాతో సన్మానించి మెమెంటో బహుకరించారు. కాగా సంజీవరావును జిల్లా కవులు కళాకారులు మేధావులు అభినందించారు.

కాళేశ్వరానికి జలకళ...



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో భారీగా వరద నీరు వస్తోంది. దీంతో మేడిగడ్డ బ్యారేజీకి 27వేల160 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో14826 క్యూసెక్కుల నీటిని దిగువకు అధికారులు వదులుతున్నారు. మేడిగడ్డలో 98.30గా నీటి నిల్వ ఉంది. ఎగువన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలకు జలకళ సంతరించుకుంది.అన్నారం బ్యారేజీలోకి ఎగువ నుంచి 8472 క్యూసెక్కుల నీరు వస్తోంది. బ్యారేజీ పూర్తి నీటి సామర్థ్యం 10.87 టీఎంసీలకుగాను ప్రస్తుతం 7.85 టీఎంసీల నీరు నిల్వ ఉంది. బ్యారేజీ పూర్తి నీటిమట్టం 119.00 మీటర్లకు గాను ప్రస్తుతం117.64 మీటర్ల నీరు ఉంది. దీంతో అధికారులు 8793 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు .

12న విద్యాసంస్థల బంద్ : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహబూబాబాద్/జనగామ

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్ కోరారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ మాను కోట జిల్లా కమిటీ సమావేశం స్థానిక పెరుమాళ్ళ జగన్నాథ్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు పట్ల మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దామర కిరణ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏళ్లు గడుస్తున్న విద్యారంగం అభివద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల వద్ద కార్పొరేట్ పాఠశాలల యాజ మాన్యం లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తు న్నారని ఆరోపించారు. అయినా విద్యాశాఖ అధికా రులు చూసి చూడనట్టు వ్యవహరించడం సరికాద న్నారు. అధిక ఫీజుల నియంత్రణ చట్టం అమలు చే యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠ శాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వ పాఠ శాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.



పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేసి కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలని కోరారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. గురుకులాలకు సొంత భవనాలు కేటాయించాలని అన్నారు. విద్యా సంస్థల బంద్‌కు విద్యార్థులు సహకరించి జయప్రదం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి కేలోత్ సాయికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద బోయిన వీరబాబు, సహాయ కార్యదర్శులు గుగులోత్ సూర్య ప్రకాష్, గంధసిరి



జ్యోతిబాస్, బానోత్ సింహాద్రి పాల్గొన్నారు

జయప్రదం చేయాలి : ధర్మ భిక్షం

రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించు పాఠశా లలు, ఇంటర్ కళాశాలల బంద్‌ను జయప్రదం చే యాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మాభిక్షం పిలు పునిచ్చారు. ఆదివారం స్థానిక ప్రజా సంఘాల కార్యా లయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ధర్మ బిక్షం పాల్గొని మాటాడారు. రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేట్ ఫీజులు దందా కొనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. మంత్రుల ఉప సంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహి ర్గతం చే యకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనూ కులంగా వ్యవహరిస్తున్నట్లు ఉందన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నా యూనిఫామ్ ఇవ్వ లేదని, కొన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదని, చదువులు చెప్పే టీచర్లు కరువయ్యారని అన్నారు. అనేక సమస్యలతో విద్యాసంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదని విమర్శించారు. తాగునీరు, మధ్యాహ్న భోజనం బిల్లుల పెండింగ్, మూత్రశాలలు, సరైన మౌళిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్యారంగం గొల్లుమంటోందని అన్నారు. మన ఊరు-మనబస్తీ-మనబడి నిధులు గుత్తేదా రులు తూతూమంత్రంగా మాత్రమే చేపట్టారన్నారు. దీంతో ప్రభుత్వ విద్యారంగం కుంటుపడుతోంద న్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్‌నాయక్, యకన్న, సాయి రాం, రాజు పాల్గొన్నారు.

న్యూ శాయంపేట రోడ్డు పనులు పూర్తి చేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ - హన్మకొండ

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 31 డివిజన్లలోని న్యూ శాయంపేట జంక్షన్ నుండి రైల్వే గేట్ వరకు రోడ్డు పనులు ప్రారంభించి ఏళ్ళు గడుస్తున్నా పనులు ప్రారంభించడం లేదని, వెంటనే రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, మాదిగ కుల సంఘం నాయకులు మంద ఇద్దయ్య కోరారు. ఆదివారం న్యూ శాయంపేట ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో విలీనమై 40ఏండ్లు కావస్తున్న న్యూ శాయంపేట ప్రాంతం ఇప్పటికీ అభివద్ధికి ఆమడల దూరంలో ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. నాలుగు రోజుల్లో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే కాలంలో పోరాటాలు, ఆందోళన చేయటానికి సిద్ధంగా న్నామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వేల్పుల కర్ణాకర్, పద్మశాలి సంఘం నాయకులు గుజ్జేటి రాము, యాదవ పరపతి సంఘం



ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్ యాదవ్, గౌడ సంఘం నాయకులు తాళ్ల పెల్లి రవి గౌడ్, ఉయ్యాల రాజేశ్వర్ గౌడ్, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యులు రామిండ్ల బాబురావు, కాంగ్రెస్ పార్టీ 31 డివిజన్ అధ్యక్షులు అంకేశ్వరపు సురేందర్, కనుకుంట్ల కష్ణ, కాంగ్రెస్ యువజన సంఘం డివిజన్ కార్యదర్శి పిండి రమేష్ యాదవ్, పిండి రమేష్, వేల్పుల రంజిత్ యాదవ్, కాపు సంఘం నాయకులు రసమల్ల శ్రీకాంత్, వెనుకంటి శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.



పెరిగిన ధరలను నియంత్రించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

పెరుగుతున్న కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ ఆధ్వర్యంలో గోకుల్ నగర్ తిరుమల జంక్షన్ వద్ద ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు.కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టమాటా, పచ్చిమిర్చి ధరలు సెంచరీకి దాటాయని, సామాన్యులు కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తొమ్మిదినర సంవత్సరాలుగా ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడం తప్ప ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రోజురోజుకూ పెట్రోల్, డీజిల్ నిత్యావసర ధరలు పెరుగుతుండడంతో రవాణారంగంపై భారపడి చివరికి ప్రజలపై భారం పడుతోందన్నారు. ప్రభుత్వాలు స్పందించకుంటే డివిజన్‌లలో ఉచితంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పేదలకు టమాటాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు నాగపురి లలిత, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, స్థానిక డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్ యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జీపీకార్మికుల నిరవధిక సమ్మె @ 4వ రోజు

నవతెలగాణ - ములుగు

గ్రామపంచాయతీ కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలనీ చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా జీపీ జెఏసి కో కన్వీనర్ బూడిమే సదయ్య మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల ను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు, పర్మనెంట్ కోసం అనేక సంవత్సరాల తరబడి పోరాడుతున్నప్పటికీ న్యాయం జరగలేదని అన్నారు. కార్మికుల ఉద్యోగ భద్రత, జీవో నెంబర్ 60 ప్రకారం 30శాతం పిఆర్సి పెంపు అమలు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రమాదవశాస్తు మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.5 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం, పీఎఫ్, ఈఎస్ఐ అందించాలని, మల్టీపర్పస్ 51 జీవోను సవరించి, కేటగిర్ల వారిగనే పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు. కారోబార్లను పంచాయతీ సహాయ కార్యదర్శి లుగా నియమించాలి అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, స్వరూప, అశోక్, సాంబయ్య, సుధాకర్,సురేందర్, రామకష్ణ, రమేష్, బాబు, మాధవ స్వామి తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది నిరాదరణకు గురవుతున్నారు : కాంగ్రెస్

నవతెలంగాణ- మొగుళ్ళపల్లి

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నిరాదరణకు గురవుతున్నారని టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ముందు జీపీ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెకు ఆయన మద్దతుతెలిపి మాట్లాడారు. జీపీ కార్మికుల్లో అత్యధికంగా బలహీన వర్గాల వారే ఉన్నారని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 వేల మంది పంచాయతీ సిబ్బంది ఉన్నారని, జీవో 51ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్ లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. గ్రామపంచాయతీల్లోని ప్రతి ఉద్యోగి, కార్మికుడికి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందించి, జీపీ సిబ్బంది నాయకులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని కోరారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, మండల పీఏసీఎస్



మాజీ చైర్మన్ పోలినేని లింగారావు, నాయకులు తక్కళ్లపల్లి రాజు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కాటారం : గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగ గుర్తించాలని బీఎస్పీ నాయకులు కందుగుల రాజయ్య, బొడ్డు రాజబాపు డిమాండ్ చేశారు. కాటారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని నాలుగు రోజులుగా నిరాహార దీక్ష ను చేపట్టారు. సోమవారం పార్టీ మండలం అధ్యక్షులు బొడ్డు రాజబాపు , మంథని నియోజక వర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్, కందుగూల రాజయ్య, డివిజన్ అధ్యక్షులు రామిల రాకేష్ పాల్గొని పంచాయతీ కార్మికుల సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ పార్టీ ప్రభుత్వం ఏర్పడితే కార్మికులందరికీ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చెప్పారన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల ప్రధాన 14 డిమాండ్లు న్యాయమైనవేనని, వాటిని పరిశీలించి నెరవేర్చాలని డిమాండ్ చేసారు. జిల్లా నాయకులు అమీన్, మంథని నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్, కాటారం మండల అధ్యక్షులు రాజబాపు, సెక్టార్ అధ్యక్షులు బీరెలి మహేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ సిబ్బంది సమ్మె

మహాదేవపూర్ మండలంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాలుగో రోజు కొనసాగింది. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమ్మెకు సర్పంచులు, ప్రజలు అధికారులు సహకరించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు ఠాకూర్ కేసర్ సింగ్, ఐదు మండలాల ఇన్‌చార్జి కుమ్మరి రాజబాబు, మండల గౌరవ అధ్యక్షులు వంగల రాజమౌళి, పారిశుధ్య కార్మికులు కారోబార్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిక్ సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్యగౌడ్

నవతెలంగాణ- తాడ్వాయి

మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మంత్రి కేటీఆర్ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం కాటాపూర్ లోని తాటి వనంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద గీత కార్మికులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపై, కేటీఆర్ ఇచ్చిన గీత కార్మికులకు హామీలు అమలు చేయాలని నేడు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరుగు మహా ధర్నాను గీత కార్మికులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం



చేయాలని కోరారు. కల్లుగీత కార్మికుల సొసైటీ లో సభ్యులంద రికీ మోటార్ బైకులు సేఫ్టీ మోకులు అందించా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులవత్తి దారులకు ప్రభుత్వం ఇస్తామన్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయాలని, సొసైటీలకు భూమి కల్లుకు మార్కెట్ నీర, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు ప్రభుత్వం 5 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించాలన్నారు. నేడు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు వేలాది మంది గీత కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ సొసైటీ గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మత రాజకీయాలు దేశ ఐక్యతకు ప్రమాదం

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

పాలకుల మత రాజకీయాల ప్రోత్సాహం దేశ ఐక్యతకు పెను ప్రమాదం అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని పస్రా పీఎస్ఆర్ గార్డెన్‌లో మండలస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమం మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా బండారి రవికుమార్ హాజరై మాట్లాడారు. దేశ రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని రాజకీయ పార్టీలు మతం, కులం, దేవుళ్లను వాడుకొని దేశ సమైక్యతకు ప్రమాదకరంగా మారుతున్నాయని అన్నారు. ఇలాంటి మత రాజకీయాలను భారతీయులందరూ తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన సూపర్ పవర్ దేశాల్లో ఏ దేశమైనా మతరాజ్యం కాదని అవన్నీ సెక్యులర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న దేశాలని గుర్తు చేశారు. భవిష్యత్తులో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అంతర్యుద్ధాలు మతకలహాలు లేని శాంతియుత దేశంగా ఉండాలని అన్నారు. బీజేపీ, ఎంఐఎం లాంటి మతత్వ రాజకీయ పార్టీలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ములుగు జిల్లాలో తునికాకు కార్మికులకు 2015 నుండి రావాల్సిన బోనస్ విడుదలైనప్పటికీ అటవీశాఖ అధికారులు స్వాహా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తునికాకు బోనస్ చివరి పైసా చెల్లించేంతవరకు ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ఇలాంటి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జిల్లాలో 93 ఎకరాలకు పోడు రైతులు దరఖాస్తులు చేసుకుంటే 18 ఎకరాలకు మాత్రమే హక్కు పత్రాలు ఇచ్చారని తెలిపారు. రైతులకు అండగా తమ పార్టీ ఉన్నదని భవిష్యత్తులో చివరి ఎకరం భూమి పట్టా ఇచ్చేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ జిల్లా కమిటీ సభ్యులు పొదిల చిట్టిబాబు, గొంది రాజేష్, చిరంజీవి, నాయకులు గుండు రామస్వామి, కోట కృష్ణారావు, సామ చంద్రారెడ్డి, కడారి నాగరాజు అంబాల పోషాలు, పురుషోత్తం , ఉపేంద్ర చారి, రమేష్, బ్రహ్మాచారి, రజిత కవిత, రాజేష్, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాటి గురువులకు సన్మానం



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో నాటి పదవ తరగతి విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 2002-03లో 10వ తరగతి చదువుకొని వివిధ రంగాలలో స్థిరపడ్డ నాటి పూర్వ విద్యార్థులు ఒకే చోట కలుసుకొని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆత్మీయతను చాటుకున్నారు. నాడు పాఠశాలలో చదువుకున్న నాడు చదువు చెప్పిన గురువులను మెమెంటో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు తిరుపతా చార్యులు, సుదర్శన్ శ్రీమతి, వెంకటేశ్వర్లు, వెంకట రమణారెడ్డి, ఓదెలు , రాజేందర్,విద్యార్థులు రమేష్, రాజేందర్, రాజు,సురేష్, మధు, రాజు, భాస్కర్, స్రవంతి, స్వప్నజ్యోతి, లలిత తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకులకు ముందస్తు హెచ్చరికలు జారీ...

నవతెలంగాణ-వాజేడు



మద్యం సేవించి వాహనాలు నడుపుతూ వాజేడు మండలంలో ఉన్న జలపాతాలు, అడవి అందాలను చూసేందుకు వచ్చే పర్యాటకులకు పోలీసులు ముందస్తు హెచ్చరికలు చేశారు. వర్షాకాల సీజన్‌లో జలపాతాల అందాలు చూసేందుకు మూడు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో పర్యాటకులు తరలి వస్తారు. జలపాతాల సందర్శనకు వచ్చే పర్యాటకులు పోలీసు, అటవీ శాఖ సిబ్బందికి స్థానిక గ్రామ ప్రజలకు సహకరించాలని వాజేడు ఎస్సై రేఖ అశోక్ కోరారు. మద్యం సేవించి నీటి లోతుకు వెళ్లకుండా డేంజర్ బోర్డులను దాటి లోతట్టు నీటి ప్రాంతానికి వెళ్ళి ప్రాణాలు కోల్పోవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

కురుస్తున్న వానలు... విత్తనాలు వెదజల్లుతున్న రైతులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

రెండు మూడు రోజులుగా విస్తృతంగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు వెదజల్లే పద్ధతిలో వరి విత్తనాలను వెదజల్లుతున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ 20 రోజులు ఆలస్యం అయినందున వెదజల్లే పద్ధతి మంచి దని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ పద్ధతిలో రైతులకు ఖర్చు కూడా ఆదావుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. నేరుగా వరి విత్తనాలను వెదజల్లడం వల్ల పంట కాల పరిమితిలో కూడా తేడా వస్తుందని నాటు వేసిన సమయం కన్నా తక్కువ కాల వ్యవధిలో పంట చేతికి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ పద్ధతి ద్వారా ఎకరానికి ఐదు నుండి ఏడు వేల రూపాయలు ఆదా అవుతుందని గతంలో ఈ పద్ధతిని అవలంభించిన రైతులు తెలుపుతున్నారు. నాటు వేయడం ఎకరానికి సుమారు రూ.5000 మహిళా కూలీలు తీసుకుంటున్నారని, నారు మోయడం పంచడం కూలీల వ్యయం ఎకరానికి రూ600 వస్తుందని చెబుతున్నారు. ఈ పద్ధతి ద్వారా పై రూపాయలు రైతులకు ఆదా అవుతాయని అంటున్నారు. ఒకసారి ట్రాక్టర్ ద్వారా దుక్కిని దున్నిన తర్వాత రైతులు ఎంపిక చేసుకున్న వరి విత్తనాలను నేలపై వెదజల్లి ఇరువాలు లేదా రెండవసాలు దున్నితే సరిపోతుందని అంటున్నారు. సాధారణంగా మహిళ రైతు కూలీల తోనాటు వేయించడం వల్ల నాలుగు సార్లు భూమిని దున్నాల్సిన అవసరం ఏర్పడుతుందని ఈ పద్ధతి ద్వారా కేవలం రెండుసార్లు భూమిని దున్నితే సరిపోతుందని చెబుతున్నారు. ఈ పద్ధతిలో ఎకరానికి ప్రస్తుతం మండలంలో నడుస్తున్న రేటు ప్రకారం దుక్కి దున్నడంలో కూడా రూ.1800 ఆదా అవుతుందని తెలుపుతు న్నారు. వ్యవసాయ అధికారులు కూడా ఈ పద్ధతి ఉత్తమమైన పద్ధతి అని సూచిస్తున్నారు. నాటిన కొద్ది రోజుల వ్యవధిలోనే కలుపు మందులు పిచికారి చేసకున్నట్లయితే కలుపు సమస్య ఎక్కువగా ఉండదని తెలుపుతున్నారు. వరి విత్తనాలు వెదజల్లే పద్ధతులు రైతులను ప్రోత్సహించేందుకు అవసరమైన



సలహాలు సూచనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు తెలుపుతున్నారు. ఈ పద్ధతి వల్ల రైతుకు శ్రమ కూడా తగ్గుతుందని డబ్బు ఆదా అవుతుందని అంటున్నారు. మండలంలో అధికంగా చిన్న సన్న కారు రైతులు అధికంగా ఉన్నారు. ఎవరికి వారు ఈ పద్ధతిని అవలంభించడం ద్వారా రైతుల్లో మార్పు వస్తుందన్న ఆశాభావాన్ని వ్యవసాయ అధికారులు వ్యక్తం చేస్తున్నారు. నేరుగా వరి విత్తనాలను వెదజల్లడం ద్వారా గాని మొలక కట్టి వెదజల్లడం వల్ల గాని యాంత్రికరణ విధానంలో వెదజల్లడం వంటి పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని అంటున్నారు. వీటి ద్వారా డబ్బు ఆధార్ కావడమే కాకుండా శ్రమ తగ్గడంతో పాటు దిగుబడి కూడా పెరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ విధానంలో వ్యవసాయ సాగుకు రైతులు ముందుకు రావాలని సూచిస్తున్నారు. మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా రైతులు కూడా యాంత్రిక వ్యవ సాయ సాగుకు అలవాటు పడాలని అధికారులు తెలుపుతున్నారు. మండలంలోని మొద్దుల గూడెం, పసర కర్లపల్లి లక్ష్మీపురం గ్రామాల్లో ఇప్పటికే కొంతమంది రైతులు వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేస్తున్నారు. అవసరమైతే ఆ రైతుల అనుభవాలను పరిగణలోకి తీసుకొని మరి కొంతమంది రైతులు ముందుకు రావాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. వానకాలం రోజులు గడిచిన సందర్భంలో దీర్ఘకాలిక రకాలను కాకుండా స్వల్పకాలిక వంగడాలను సాగు చేసుకోవాలని రైతులకు తెలియజేస్తున్నారు.



12న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్

ఎస్ఎఫ్ఐ జిల్లా వుపాధ్యక్షుడు గుగులోత్ రమేష్‌నాయక్

నవతెలంగాణ- ములుగు

ఈనెల 12 న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా వుపాధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్ ఆదివారం పిలుపునిచ్చారు. ములుగు పట్టణ కేంద్రంలోని మండలం కమిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా వుపాధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.3,500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని అన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో విచ్చలవిడి ఫీజుల వసూళ్ల అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, మన ఊరు- మన బడిలో ప్రభుత్వ పాఠశాలలన్నీ చేర్చి అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఉన్నత విద్యలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని కోరారు. యూనివర్సిటీలకు సరిపడా నిధులు కేటాయించాలని, తదితర విద్యారంగ సమస్యల పరిష్కారానికి బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యారంగ పరిరక్షణ కోసం సాగే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సునీల్, సాయి కుమార్, రామల్, అరవింద్, శివ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



పేదల అభివృద్ధే ఎమ్మెల్యే సీతక్క లక్ష్యం

కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిండ్ల రాజు

పెద్దాపూర్ లో మెగా రక్తదానం

ఘనంగా సీతక్క జన్మ దిన వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పేద ప్రజల అభివద్ధి ములుగు ఎమ్మెల్యే సీతక్క లక్ష్యమని పెద్దాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిండ్ల రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూయ (సీతక్క) జన్మదిన పురస్కరించుకొని భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మెగా రక్తదానం నిర్వహించారు. యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు అనంతరం సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై తమ గొంతును వినిపిస్తూ నిరంతరం పోరాటం చేస్తున్న మహా నాయకురాలు అని కొనియాడారు. కరోనా కష్ట కాలం లో ప్రజలందరూ ఇంటికే పరిమితమైన సందర్భంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పేదల ఆకలి తీర్చిన నాయకురాలు సీతక్క అని అన్నారు. రాబోయే రోజుల్లో సీతక్క ఉన్నతమైన పదవులు అధిరోహించి పేద ప్రజలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామకమిటి ఉపాధ్యాక్షుడు మడ్డి కిషోర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎండి సుకూర్, గట్టు మహేందర్, చెరుకు కుమార్, మూల స్రవంతి, తిరుపతి, రత్నం రవి, ఈర్ల చిరంజీవి, గట్టు రమేష్, బోనగాని సారంగం, మూల రాజు ముక్కెర్ రాజు, మూల రమేష్, పెరుమాండ్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె చేస్తున్న కార్మికులపై కేసు పెట్టడం దుర్మార్గం

పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల

జేఏసీ ఛైర్మన్ రత్నం రాజేందర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ సమ్మె చేస్తున్న కార్మికులపై సర్పంచి భర్త కేసు పెట్టడమే కాకుండా నాలుగు కిలోమీటర్లు నడిపిస్తూ పోలీసులు స్టేషన్‌కు తీసుకువెళ్లడం దుర్మార్గమైన చర్య అని పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఛైర్మన్ రత్నం రాజేందర్ అన్నారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు మల్టీపర్పస్ విధానం రద్దుచేసి కనీస వేతన చట్టం అమలు చేయాలని చేస్తున్న నిరవధిక సమ్మె 4వ రోజుకు చేరింది. సమ్మెను రాజేందర్ సందర్శించి కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన పంచాయతీ సర్పంచ్ లావుడియా జోగానాయక్



సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు పోటీ కార్మికులను పెట్టి పనిచేయించడమే కాకుండా సమ్మెలో ఉన్న కార్మికులు కూడా పనిచేయాలని పోలిస్ స్టేషన్ లో కేసు పెట్టారన్నారు. గోవిందరావుపేట నుండి పస్రా పోలిస్ స్టేషన్ వరకు రానుపోను ఎనిమిది కిలోమీటర్లు నడిపిస్తూ తీసుకువెళ్లడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. సర్పంచ్ భర్త నియంత పోకడలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 19000రు.లు చెల్లించాలని అన్నారు. నూతన తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలు నెరవేర్చడంలో పాలక ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్న తరుణంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ని విస్మరించి కార్మికుల వేతనాలు పెంచకుండా అన్యాయం చేశారని అన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్ లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలి, అర్హులందరికీ ప్రమోషన్ కల్పించాలి, ఇన్సూరెన్స్ 10 లక్షల వరకు పెంచాలి, గ్రామ పంచాయతీ సిబ్బందికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి, బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు తండ కుమార్, సతీష్, ఉప్పలయ్య, విజయలక్ష్మి, నర్సమ్మ, జంపయ్య, సమ్మక్క, అంజమ్మ, సాంబయ్య, సోమనర్సయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మేరు కులస్తులకు బీసీ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

మేరు కుల సంఘం

మండల అధ్యక్షులు కీర్తి రాజు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మేరు కులస్తులకు ప్రభుత్వము బీసీ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని మేరు కుల సంఘం మండల అధ్యక్షులు కీర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మెరు సంఘం నూతన మండల కమిటీ ని ఉమ్మడి వరంగల్ జిల్లా అడక్కంటి కన్వీనర్ తాళ్ల సంపత్ కుమార్ సూచన మేరకు నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములుగు జిల్లా ఎన్నికల కన్వీనర్ గూడూరు బాలాజీ మేరు, ఎన్నికల అధికారి, వరంగల్ జిల్లా ఎన్నికల కన్వీనర్ పెండ్యాల హరి ప్రసాద్ మేరు, ఎన్నికల పరిశీలకులు గట్ల నాగేశ్వరరావు మేరు లు మేరు సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన మండల కమిటీని ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన మండల మేరు సంఘం కమిటీ



కి శుభాకాంక్షలు తెలిపారు. మండల మేరు సంఘం (2023-2026) కమిటీ అధ్యక్షుడు గా కీర్తి రాజు మేరు, ప్రధాన కార్యదర్శి గా సంఘ సురేందర మూర్తి మేరు, కోశాధికారి గా కొండ విజయ్ మేరు , ఉపాధ్యక్షులుగా గూడూరు రమేష్, గూడూరు సుధాకర్, కొండ సత్యనారాయణ, గూడూరు వెంకట స్వామి, రాయబారపు రవి కార్యదర్శులుగా కొట్టా రు దయానందం, గట్ల యాదగిరి, గట్ల వెంకటేశ్వర్లు, గట్ల సంధ్య వర్, గూడూరు చంద్రమౌళి నిర్వాహన కార్యదర్శులు గా గట్ల రాజు, గూడూరు మల్లయ్య, గూడూరు చంద్రమౌళి, పొడిషెట్టి ప్రసాద్, గూడూరు పవన్ కుమార్, పొడి శెట్టి సుధాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మేరు సంఘం నూతన అధ్యక్షులు కీర్తి రాజు మాట్లాడుతూ మేరు కులస్తులు తమ కుల వృత్తి అయిన టైలర్ పని పై ఆధారపడి పేదరికంలో జీవిస్తున్నారని అన్నారు. కాబట్టి ప్రభుత్వం మేరు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. రూ.లక్ష బీసీ ఆర్థిక సహాయాన్ని మండలంలో దరఖాస్తు చేసుకున్న మేరు కులస్తులందరికి ఇవ్వాలని కోరారు. ఇతర బీసీ కులాలకు ఇచ్చిన విధంగానే 50 సంవత్సరాలు వయసు ఉన్న మేరు కులస్తులకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని, ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ స్కూల్స్ లలో యూనిఫామ్ కుట్టు పనిని స్థానిక మేరు సంఘాలకే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

ఇన్‌చార్జి సర్పంచ్

నాయిని శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ - కాటారం

ఇటీవల కాటారం ఇన్‌చార్జి సర్పంచ్‌గా నాయిని శ్రీనివాస్ నియమతులైన సందర్భంగా కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని రెండవ వార్డుకు చెందిన అంగడి బజార్ వాసులు ఆదివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంగడి బజార్ వాసులు మాట్లాడుతూ కాటారం గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో నాయిని శ్రీనివాస్ మరెన్నో పదవులు చేపట్టి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్ అంగడి బజార్ వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగడి బజార్ వాసులు తక్కళ్లపెల్లి చలపతిరావు, ఏపూరి నర్సయ్య, పెండ్యాల శ్రీరాములు, గైని రమేష్, బట్టి దార్ సింగ్, బట్టి రతన్ సింగ్, శంకర్ సార్, చీర్ల రమేష్, చీర్ల తిరుపతి, చీర్ల రవీందర్, బొంతల రవీందర్, తాళ్లపెల్లి స్వామి, తాళ్లపెల్లి రవి శంకర్, పోలు రాజమౌళి, దోమల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని అశ్విర్వదించిన శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి మనువడి మొదటి పుట్టినరోజు సందర్భంగా శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరై ఆశీర్వదించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,నాయకులు చిగురు సదయ్య,చంద్రగిరి అశోక్, పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా

మంతెన చిరంజీవి మాదిగ

నవతెలంగాణ- కాటారం

మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాటారం మండలం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ మంతెన సామెల్ మాదిగ, జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మంతెన చిరంజీవి, గౌరవ అధ్యక్షులుగా చిట్యాల చంద్రయ్య మాదిగ, మండల ఉపాధ్యక్షులుగా కూటపర్తి శ్రీనివాస్ మాదిగ, మంతెన సతీష్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శిగా మంతెన శ్రీనివాస్ మాదిగ, మండల కార్యదర్శిగా కుర్రాళ్ల సాయికుమార్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా మంతెన రమేష్ మాదిగ, కోశాధికారిగా బొల్లి సతీష్, ప్రచార కార్యదర్శిగా రమేష్, సంయుక్త కార్యదర్శిగా వడ్లకొండ శ్యామల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గద్దల మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంతెన చిరంజీవి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో మండలంలో ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కషి చేస్తానని పేర్కొన్నారు.



ఘనంగా ఎమ్మెల్యే సీతక్క జన్మదినం

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు ఎమ్మెల్యే సితక్క గారి 51వ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, శ్రేణులతో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి లు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవా చెయ్యడమే దేయంగా ములుగు నియోజక వర్గ అభివద్ధికి కషి చేస్తున్న మన ప్రియతమా నాయకురాలు ములుగు ఎమ్మెల్యే సీతక్క అని, కషి, పట్టుదల, సేవా దక్పథం, మానవత్వం ఉన్న గొప్ప నాయకురాలు సీతక్క అన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో అత్యున్నత హోదాలు అందుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, గౌరవ మండల అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోళ్ల తిరుపతి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య మండల మహిళా అధ్యక్షురాలు కొర్నెబెల్లి నాగమణి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు భూషబోయిన రవికుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు, పిఎసిఎస్ డైరెక్టర్ ఆషాడపు మల్లన్న, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీర్ల వెంకన్న, జిల్లా నాయకులు తండాల శ్రీను బెజ్జూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

నేతాజీ సర్వీస్ టీం చేయూత

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని కాల్వపల్లి, దండుపల్లి గుత్తి కోయ ఆదివాసీ గిరిజనులకు నేతాజీ సర్వీస్ టీం వారు నిత్యావసర సరుకులు, గొత్తికోయ బడి ఈడు పిల్లలకు ఆదివారం బలపాలు, నోట్ బుక్స్, స్పోర్ట్స్ సామాగ్రి, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా నేతాజీ సర్వీస్ టీం అధ్యక్షులు మోగసాని శంకర్, బరుపటి అనిల్ కుమార్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో రకాలుగా పథకాలను అందిస్తుంది, మీ పిల్లలను ఉన్నత చదువులు చదువుకోవడానికి హాస్టళ్లను అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువును మధ్యలో ఆపేయకుండా ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని అన్నారు. బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సర్వీస్ టీమ్ సభ్యులు చెల్పూరి హరీష్, భీమ్ చిల్డ్రెన్ హ్యాపీనెస్ సెంటర్ బాధ్యులు వీరెల్లి శశిందర్ రెడ్డి, నల్లమొక్క రణధీర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే ములుగును అభివృద్ధి చేస్తా..

డీఎల్ఆర్ గార్డెన్‌లో దేవ్‌సింగ్ ఆత్మీయ సమ్మేళనం

500 బైక్ లతో గట్టమ్మ నుంచి భారీ ర్యాలీ

భారీగా తరలివచ్చిన అభిమానులు,శ్రేయోభిలాషులు

నవతెలంగాణ- ములుగు

ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే ములుగును అభివృద్ధి చేస్తానని భూక్య దేవ్ సింగ్ (వీఆర్ఎస్) అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోనీ డిఎల్ఆర్ గార్డెన్ లో భూక్య దేవ్ సింగ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా ప్రేమ్ నగర్ సమీపంలోని ఘటన తల్లికి మొక్కులు చెల్లించి అనంతరం అక్కడి నుంచి సుమారు 500 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీలర్ గార్డెన్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంకి సుమారు 1500 మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూక్య దేవ్‌సింగ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకు, కానిస్టేబుల్, ఎస్సై, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4, మెటీరియల్స్ వేలాదిమంది విద్యార్థులకు అందించామన్నారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం,నిరుపేద కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ, పర్యావరణ పరిరక్షణకై లక్ష జ్యూటు బ్యాగులను పంపిణీ చేశామన్నారు. ములుగు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ఐదు సంవత్సరాల గౌరవ వేతనాన్ని ప్రతి సంవత్సరం రైతు సంక్షేమం కోసం మూడు నెలలు, మహిళా సంక్షేమం కోసం మూడు నెలలు, పేద విద్యార్థుల కోసం మూడు నెలలు ,వికలాంగులు అనాథల కోసం నెల, తెలంగాణ ఉద్యమకారుల కోసం నెల, హమాలి డ్రైవర్ల కోసం నెల కేటాయిస్తానని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటు పడతానని అన్నారు. ములుగు



వెనుకబడిన ప్రాంతమని దీనిని అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల కేంద్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ములుగులో పుట్టిన ప్రతి బిడ్డకు ఇంజనీరింగ్ మెడిసిన్ వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతి యువకులకు ఉచిత కోచింగ్ వసతి కల్పిస్తూ అన్ని రకాల స్టడీ మెటీరియల్ అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ములుగు జిల్లాలో విద్యావ్యవస్థను పటిష్టపరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త దొంతి విజేందర్రెడ్డి, ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజల బిక్షపతి, బీసీ సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ, తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కదారి మొగిలి, ప్రజా సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.


పేదల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్న నాయకురాలు సీతక్క

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,

యువ నాయకుడు సూర్య

నవతెలంగాణ- ములుగు

కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యములో గాంధీ పార్క్ వద్ద కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపారు.అనంతరం మహా అన్నదానం నిర్వహించారు.ఓఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా సమస్యల పై తమ గొంతును వినిపిస్తూ నిరంతరం పోరాటం చేస్తున్న మహా నాయకురాలు కరోనా కష్ట కాలం లో ప్రజలందరూ ఇంటికే పరిమితమైన సందర్భంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పేదల ఆకలి తీర్చిన నాయకురాలు సీతక్క



రాబోయే రోజుల్లో సీతక్క ఉన్నతమైన పదవులు అధిరోహించి పేద ప్రజలకు అండగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సూర్య తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు సహకార సంఘం చైర్మన్ లు వైస్ చైర్మన్ లుగ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

భూపాలపల్లి రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం మామిడాల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్ జిల్లా కేంద్రంలోని సాయి ట్రేడర్స్‌లో జరిగింది. సమావేశంలో రెడ్డి సంక్షేమ సంఘ భవనానికి స్థలం, నిర్మాణానికి నిధుల కేటాయింపు కోసం స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని కలవడం కోసం జాయింట్ యాక్షన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

పేద మహిళకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండల కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన ఎర్రెల్ల నీలమ్మ పేద మహిళా అనారోగ్యంతో మతి చెందగా ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు తక్షణ సాయం కింద రూ. 5వేలు అందించగా వాటిని నాయకులు తాడూరి రఘు, బాసవుల్లయ్య కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎర్రల్ల స్వరూప సారయ్య, చిప్ప నాగరాజు, ఎండి ముస్తాఫా, దడిగల లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని కళాశాల వద్ద ఆదివారం భారతీయ విద్యార్థి పరిషత్ మహాదేవపూర్‌శాఖ ఆధ్వర్యంలో 75వ జాతీయ విద్యార్థి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నగర కార్యదర్శి గోగుల కృష్ణ పాల్గొని మాట్లాడారు. 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో కొంతమంది విద్యార్థులు అధ్యాపకులతో ప్రారంభమైన అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అన్నారు. విద్యారంగ సమస్యల పట్ల ఈ దేశ భద్రత పట్ల నిరంతరం ఉద్యమాలు చేస్తూనే ఉంటుందన్నారు. ఎన్నో విజయాలను సాధిస్తూ ముందుకెళ్తున్న ఒక గొప్ప విద్యార్థి సంఘం ఏబీవీపీ ముందుకు సాగుతుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ కార్యకర్తలు ప్రస్తుత కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరూరికి ఆహ్వానం



నవతెలంగాణ-పర్వతగిరి

ఈనెల 14న మండలంలోని కౌండిన్య గౌడపరపతి సంఘం నాలుగో వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను ఆహ్వానించే క్రమంలో ఆదివారం కౌండిన్య గౌడపరపతి సంఘం అధ్యక్షులు పట్టాపురం ఏకాంతం, మిగతా గౌడసంఘం సభ్యులతో కలిసి హనుమకొండలోని ఎమ్మెల్యే రమేష్ నివాసానికి వెళ్లి ఆహ్వానపత్రికను అందించారు. ఈసందర్భంగా నాలుగవ వార్షికోత్సవ వేడుకలకు రావాలని సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, రావూరు గ్రామసర్పంచ్ బండి సంతోష్‌కుమార్, నాగపూరి రాజు, వడ్లకొండ గౌడసంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీని కలిసిన బొమ్మినేని



నవతెలంగాణ-కాశిబుగ్గ

భారతప్రధాని నరేంద్రమోడీని శనివారం శ్రీభద్రకాళి ఆలయం వద్ద వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా అభివృద్ధికి రూ.6100 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీకి కతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అడ్తి సెక్షన్ అధ్యక్షులు ఎస్‌రెడ్డి లింగారెడ్డి పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన చీఫ్ విప్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వా కస్ టాక్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పెద్దమ్మ గడ్డలోని వాకర్స్‌తో కలిసి వారి సమస్యలపై చర్చించి రెడ్డిపురం దగ్గర లోని స్విమ్మింగ్ పూల్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరై పనులను పరిశీలించి తగు సలహాలు సూచనలు చేసారు. స్విమ్మింగ్ పూల్ కమిటీ బాధ్యులను సన్మానించారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో కుడాచైర్మన్ సంగం రెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, రవినాయక్, తోట వెంకన్న, డివిజన్ అధ్యక్షుడు డా.కంజర్ల మనోజ్ కుమార్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, స్విమ్మింగ్ పూల్ కమిటీ గౌరవ అధ్యక్షుడు తోట వీరస్వామి, అధ్యక్షుడు అంకది రాజేందర్, ప్రధాన కార్యదర్శి అముజాల మల్లేశం, ఉపాధ్యక్షులు బొంగు కటస్వామి, సముద్రాల మధు, కోశాధికారి మురళీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ఆదివారం మహంకాళి బోనాల జాతరలో వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో తులతూగాలని, పాడిపంటలు సిరి సంపదలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం రూ.20లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణ పనులను ప్రారంభించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను, పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, ఎంపిటిసి బత్తిని రజని సత్యం, నాయకులు గుర్రం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా యూత్ కమిటీల నియామకం



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండలంలోని పెద్దతండా, మోత్యతండా గ్రామాల్లో ఆదివారం సోషల్‌మీడియా. యూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ కమల పంతులు నాయక్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ పటిష్ఠతకు ఆదివారం యూత్ కమిటీల నియామకం, అలాగే ప్రచారం కోసం గ్రామాలవారిగా సోషల్ మీడియా కమిటీలు వేయడం చాలా అవసరమన్నారు. పార్టీ పటిష్టతకు తమవంతుగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు లునావత్ గణేష్, బానోత్ రవి ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ నరేష్, రమావత్ దీప్లానాయక్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల మధు, బీఆర్ఎస్ మండల పార్టీ సీనియర్ నాయకులు రాపోలు రాజేష్, బూర శ్యామ్, మాసాని వెంకట్, రాజశేఖర్, దబ్బెట నరేష్, నవీన్ స్థానిక యూత్ నాయకులు సంతోష్, సురేష్, నరేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 12న విద్యాసంస్థలు బంద్

లెఫ్ట్ స్టూడెంట్స్ యూనియన్స్ పిలుపు



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఈబంద్‌లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థిసంఘాలు పిలుపునిచ్చాయి. ఆదివారం వరంగల్ ఎల్‌బీ నగర్ విస్డమ్ స్కూల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎ హకీంనవీద్, ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యార ప్రశాంత్, పీడీఎస్‌యూ నగర అధ్యక్షులు రాచకొండ రంజిత్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేట్ ఫీజుల దందా కొనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అందుకే సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి బంద్‌ను ర్వహిస్తున్నామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చే యాలన్నారు. అన్ని జిల్లాల్లో బంద్ విజయవంతం చేయాలని విద్యార్థి లోకానికి, వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిస్తున్నాయి. ఈపోస్టర్ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా అధ్యక్షులు గూడ సాయిరాం, ఏఐఎస్‌బీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎండి.రోహిత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్, పిడిఎస్‌యు నగర ఉపాధ్యక్షులు అర్జున్, శశిధర్ ఫోర్గాన్, సాజిత్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ వైద్య ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

నవతెలంగాణ-మట్టెవాడ

పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రం లోని పీజీ వైద్యసీట్ల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తూ కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. విశ్వవిద్యాలయ పరిధిలోని కన్వీనర్ కోటా సీట్లను ఈనోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. జాతీయస్థాయి అర్హత పరీక్షా నీట్-2023లో అర్హత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈనెల 10 వ ఉదయం 10 గంటల నుంచి 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థులు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారు సూచించారు. నిర్ధేశిత ధరఖాస్తు పూర్తి చేయడంతో పాటు అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లను స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది ఆన్‌లైన్ లో సమర్పించిన దరఖాస్తులు , సర్టిఫికెట్లను యూనివర్సిటీ పరిశీలించిన అనంతరం తుది మెరిట్ జాబితాను విడుదల చేస్తారు. మెరిట్ జాబితా విడుదల అనంతరం వెబ్ ఆప్షన్లకు యూనివర్సిటీ మరో నోటిఫికేషన్ జారీ చేస్తుంది. ఆ ప్రవేశాలకు సంబంధించి అర్హత ఇతర సమాచారానికి యూనివర్సిటీ వెబ్ సైట్ www.knruhs.telangana.gov.inలో సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.





సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రథమ స్థానం

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

రూ.20 కోట్ల 61 లక్షల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రాన్ని నెంబర్‌వన్ స్థానంలో నిలబెడుతున్నాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జోగంపల్లి శివారులో మధ్యతరహా చలివాగు ప్రాజెక్టు వద్ద రూ.10 కోట్ల 20లక్షలతో ప్రాజెక్టు సమగ్ర మరమ్మత్తు పనులకు వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. వర్షాకాలం వ్యవసాయ సాగుకు చలివాగు ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేశారు. రూ.7 కోట్లతో కొప్పుల జోగంపల్లి గ్రామాల మధ్య చలివాగుపై నిర్మించిన హైలెవెల్ బ్రిడ్జిని ప్రారంభించారు. పద్మశాలి, రజక సోదరులకు రూ.10లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ భవననిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. రూ.3లక్షలతో నిర్మించనున్న వెటర్నరీ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేశారు. రూ.2.62 కోట్లతో కొప్పుల నుండి సూర్యనాయక్‌తండా గ్రామాలను కలుపుతూ నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రూ.35లక్షలతో నిర్మించిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కమ్యూనిటీహాల్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పల్లెల్లో, పట్టణాల్లో సమానంగా అభి వృద్ధి జరుగుతుందన్నారు. గత పాలకులు దళితులను పట్టించుకున్న పాపాన పో లేదన్నారు. సీఎం కేసీఆర్ దళితుల జీవితాల్లో వెలుగు నింపడానికి దళితబంధు పథకం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాడని కొనియాడారు. ప్రతిఒక్కరికి బీసీబందు కూడా అమలు చేస్తాడన్నారు. రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ రైతు బంధు, రైతుబీమా అమలు చేయడమే కాక రైతుల్ని సంఘటితం చేయడానికి రైతు వేదిక నిర్మాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన గోరి కొత్త పల్లి మండల కేంద్రం నుండి కొప్పుల మీదుగా పరకాల వరకు రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మన ప్రాంతంలో సమ్మక్క బ్యారేజ్ నిర్మాణం చేపట్టడం వల్ల ఉమ్మడి జిల్లాకు సాగు, తాగునీరుకు డోకా లేదన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, సర్పంచ్‌లు గోలి మాధురి, మహేందర్ రెడ్డి, అబ్బు ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, నాయకులు మధుసూదన్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీలపై మోడీ స్పష్టమైన హామీ ఇవ్వాలి

హామీల సాధనకై ఉద్యమాలు కొనసాగిస్తాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్ర విభజన హామీలపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేశారని ఇప్పటికైనా తెలంగాణ ప్రజలకు మోడీ స్పష్టమైన హామీలు ఇవ్వాలని లేనిపక్షంలో విభజన హామీల సాధనకై పెద్దఎత్తున ఉద్య మాలకు శ్రీకారం చుడతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుతక్కళ్లపల్లి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లాకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయంపై హనుమకొండ సభలో మోడీ స్పందించక పోవడం ప్రజలను మోసగించడమేనన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యా క్టరీ కోసం నాలుగు దశాబ్దాలుగా పోరాటాలు జరుగుతుంటే వ్యాగన్‌మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్ అంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గుజరాత్ రాష్ట్రంలో రూ.20వేల కోట్లతో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన కేంద్రం కాజీపేటలో కేవలం రూ.521కోట్లతో వ్యాగన్ పరిశ్రమ ఏర్పాటు చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటయ్యే వరకు తమ పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈప్రాంత అభివృద్ధిపై శ్రద్ధ ఉంటే ప్రధానిమోడీ సభకు హాజరై విభజన హామీలపై ప్రశ్నించాల్సి ఉండాల్సిందన్నారు. అటు మోడీ, ఇటు కేసీఆర్ బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఒకటికాదని చెప్పేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. విభజన హామీల అమలుపై ఆ రెండు పార్టీలకు చిత్తశుద్ధి లేదన్నారు. మామునూర్‌లో ఎయిర్‌పోర్టు నిజాం కాలం నుండి ఉందని, దానికి అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని రాక సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల ముందే వామపక్ష ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈవిలేఖరుల సమావేశంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, నాయకులు నకీర్త ఓదెలు, మాలోతు శంకర్, జక్కు రాజుగౌడ్‌లు పాల్గొన్నారు.



గిరిజన పోడు రైతుల కల సాకారం

పోడు భూములకు హక్కు పత్రాలు అందించిన ఎమ్మెల్యే పెద్ది

సీఎం కేసీఆర్ కృషితోనే పట్టాలు



నవతెలంగాణ-నల్లబెల్లి

అనేక సంవత్సరాలు కష్టపడి పోడు వ్యవసాయం చేస్తూ బ్రతికే గిరిజనుల కల సాకారం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసినట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆసరవెల్లి, మేడపల్లి, గొల్లపల్లి గ్రామాలలో ఆదివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అర్హులైన గిరిజనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే పోడు భూముల హక్కు పత్రాలను అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నికైన శాసనసభ్యులు రంగయ్య చెరువు ప్రాజెక్టు కాంట్రాక్టు టెండర్ వేసి ఇప్పుడున్న ఆసరవెల్లి, మూడు చెక్కలపల్లి, గొల్లపల్లి గ్రామాలను ఖాళీ చేయడానికి 144 సెక్షన్ పెట్టి పోలీసులతో జులుం చేసి గ్రామ ప్రజలను ఇతర ప్రాంతాలకు పంపించాలని పంపించి ప్రాజెక్టు పేరుతో 2000 ఎకరాల భూమిని ముంచడానికి ప్రయత్నించారన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలిచిన అనతి కాలంలోనే అదే రంగయ్య చెరువుకు ఎక్కడ రైతులకు ఇబ్బంది కలగకుండా రెండు పంటలకు నీటిని అందిస్తున్నామని తెలిపారు. తాతలకాలం నుండి సాగులో ఉన్న భూములకు హక్కులు లేకపోవడం చాలా బాధాకరమని అవే భూములకు కేసీఆర్ చొరవతో ఇప్పుడు ఎ ట్టాలను అందిస్తున్నామని ఈకార్యక్రమాన్ని నా జీవితంలో మర్చిపోలేనని పేర్కొన్నారు. భూమి పట్టాలు పొందిన హక్కుదారులు ఆగస్టు 15 నుండి రైతు భూములకు అర్హులు అవుతారని ప్రతిఒక్కరికి రైతుబంధు అందించామని తెలిపారు. పోడుభూములలో బోరులు వేసుకొని కరెంటు సరఫరా లేక అనేక అవస్థలు పడిన రైతులకు కేసిఆర్ చొరవతో త్రీఫేస్ కరెంటు ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. రాబోయే రోజులలో బీసీ కులాలకు, ఇతరులకు కూడా ప్రభుత్వం పట్టాలు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. వచ్చే ఎన్నికలలో ఎవరు ఎటువంటి పనులు చేశారో గమనించి సరైన నాయకున్ని ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీత, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, మండల కన్వీనర్ ప్రవీణ్‌గౌడ్, ప్రధానకార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ కూచన ప్రకాష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, మండల నాయకులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన హంగులతో పాకాల టవర్ తూము

నవతెలంగాణ-ఖానాపురం

ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన పాకాల సరస్సు పర్యాటకుల సందడి తగ్గి వెలవెలబోతుంది. ఇందులో భాగంగా పాకాల టవర్ తూము ఎన్నో ఏళ్లుగా ఉండి అభివద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది. పర్యాటకులు ఆకర్షణ తగ్గి పాకాల సరస్సును వీక్షించే వారు తగ్గుముఖం పట్టారు. నర్సంపేట రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ వారి సహకారంతో స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి పాకాల టవర్ తూమును మరమ్మత్తులు చేసి నూతన హంగులు హద్ది ఆకర్షణీయంగా మార్చారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ పురాతనమైన పాకాల సరస్సు టవర్ తూము పలు కారణాలవల్ల అభివృద్ధికి నోచుకోలేదని, పర్యాటకుల ఆకర్షించుకునే విధంగా రంగులు హద్ది మరమ్మత్తు చేపించామని ఈసందర్భంగా వారు తెలిపారు. పాకాల తూము మరమ్మత్తు విషయంలో ఖానాపురం పోలీస్ సిబ్బందిని పలువురు పర్యాటకులు అభినందించారు.





స్టేషన్ నీదా... నాదా...!

సై అంటున్న కడియం రాజయ్య

వేడెక్కుతున్న రాజకీయం.. టికెట్ ఎవరిది.. ?

ప్రజలలో జోరుగా జరగుతున్న చర్చ

నవతెలంగాణ-వేలేరు

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ స్టేషన్ ఘనపూర్ శాసన సభ టికెట్ ఎవరికి వస్తుందనే చర్చ వేలేరు మండలంలో జోరుగా జరుగుతున్న పరిస్థితి ఉంది. ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య ప్రజలలో మమేకమై తిరుగుతున్నారు. ఇటీవల రాజయ్యపై వచ్చిన ఆరోపణలు ఆయనకు ఇబ్బందికరంగా ఉన్నా తగ్గేదెలా అంటున్నారు. పలు కార్యక్రమాలలో మాట్లాడుతూ అధిష్టానం ఆశీస్సులు తనకే ఉండటంతో పాటు ప్రజల ఆశీస్సులు కూడా ఉన్నాయని సీఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతానికి నిరంతరం కృషిచేస్తున్నామని అంటున్నారు. టికెట్ తనదేనని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు నియోజకవర్గంలోని ఒకగ్రామంలో జరిగిన కార్యక్రమంలో కడియం కులాన్ని, కుటుంబాన్ని ఉద హరిస్తూ కులంపై చర్చ జరగాలని ఘాటు వాఖ్యలు చేశారు. ఇటీవల మండల కేంద్రం వేలేరు రెడ్డి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ అభ్యర్థి ఎవరైనా గులాబీ జెండా ఎగరాలే అధిష్టానం బలపరిస్తే పోటీ చేస్తా, ప్రజలకు మచ్చ తెచ్చే రాజకీయం నాకు రాదు, చేసిన అభివృద్ధి చూపే ఓట్లడుగుతా, లాలుచీలు, వెకిలిచేష్టలు, పనిచేస్తానని చెప్పి డబ్బులు దన్నుకోవడం వంటివి నాకు పడవని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు వేలేరు గ్రామం మండలంగా అవతరించక ముందు నుండే వేలేరుకి అనేక అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసి పనులు పూర్తి చేశానని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి కేవలం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అద్భుతమైన పథకాలు, అభివృద్ధి తెలంగాణ లో మాత్రమే జరుగుతున్నాయని అది బీఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. స్టేషన్‌ఘనపూర్‌లో ఎదురు లేకుండా ఘన విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పాటు పడాలని, అధిష్టానం బలపరిస్తే తప్పక పోటీ చేస్తానన్నారు. మా నాయకుడు కడియం అని ప్రతీ ఒక్కరూ గర్వంగా చెప్పుకునే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. కడియం జన్మదినోత్సవం సందర్భంగా ఆయన అనుకూల వర్గీయులు కార్యక్రమాలు ఏర్పాటు చేసి కడియం సేవలు రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోవాలని తెలుపుతూ స్టేషన్ టికెట్ కడియందేనని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి కేవలం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని ఇద్దరు నాయకులు అంటున్నారు. మండలంలో స్టేషన్ టికెట్ ఎవరిదనే చర్చ ప్రజలలో జోరుగా జరుగుతుంది.

బీఆర్ఎస్‌లోకి మున్నూరుకాపు సంఘంరాష్ట్ర కార్యదర్శి

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ 32వడివిజన్ కు చెందిన మున్నూరుకాపు సంఘ రాష్ట్ర కార్యదర్శి బండి కుమారస్వామి ఆదివారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎస్ఆర్ఆర్‌తోటలో కుమారస్వామి నివాసంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తాము చేస్తున్న అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని నేడు బండి కుమారస్వామి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్నూరుకాపు సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, కార్పొరేటర్లు పల్లం పద్మరవి, మరుపళ్ళ రవి, ముష్కమళ్ళ అరుణసుధాకర్, బిఆర్ఎస్ నాయకులు పోతు కుమారస్వామి, మండ వెంకన్న, 33వ డివిజన్ అధ్యక్షులు మిరిపెల్లి వినయ్, వగిలిశెట్టి అనిల్, బొరిగం నాగరాజు, అడెపు భిక్షపతి, సంపత్ తదితరులు ఉన్నారు.



వైద్య కళాశాల మంజూరుపై హర్షం

ఎమ్మెల్యే పెద్దికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో వైద్య కళాశాల మంజూరు చేయడంపై వేమనరెడ్డి సంఘం హర్షం వెలిబుచ్చారు. శనివారం వేమనరెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వేమనులు మాట్లాడుతూ. నర్సంపేటను విద్యా హబ్ గా తీర్చిదిద్దడం పట్ల ఎమ్మెల్యే పెద్దికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్డిసంఘం కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌రెడ్డి, కోశాధికారి నల్ల సుధాకర్‌రెడ్డి, గౌరవసభ్యులు. లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, దాసరి నర్సింహారెడ్డి, బీరం నాగిరెడ్డి, విరమల్ల మాధవరెడ్డి, రాయిడి దుశ్యంత్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, కొత్త రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని బజ్జుతండా గ్రామశివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో లెంకాలపల్లి గ్రామానికి చెందిన బొమ్మ కంటి భారతి(48) మృతి చెందిన సంఘటన చోటు చేసు కుంది. లెంకాలపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న బొమ్మ కంటి భారతి తనసోదరుడు రాకేష్ ఉదయం నర్సంపేటకు వెళ్తుండగా మార్గ మధ్యలో బజ్జుతండా గ్రామ సమీపంలో ప్రమాదవశాస్తూ స్కూటీ మోటార్ సైకిల్ అదుపుతప్పి తుమ్మచెట్టుకు గుద్దుకోగా రాకేష్‌కు గాయాలు కాగా భారతి తలకు తీవ్రగాయమై రక్తస్రావం జరగగా గమనించిన చుట్టుపక్కల వారు వెం టనే నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతురాలి కూతురు బొమ్మకంటి స్నేహ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నగేష్ తెలిపారు.

పంటచేను ధ్వంసం

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత రైతు



నవతెలంగాణ-సంగెం

మండలంలో కాట్రపల్లి గ్రామానికి చెందిన గాయపు యశ్వంత్‌రాజ్‌కు చెందిన పంటచేనులో అక్రమంగా చొరబడి పత్తి పంటపైన గడ్డిమందు కొట్టి పచ్చని పంటచేనును నాశనం చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే యశ్వంత్‌కు చెందిన సర్వే నెం 196/ఎ, 196/బి2లో గల 1ఎకరం 29 గుంటల్లో మొదటి వర్షానికి చంద్ర గోల్డ్ పత్తి విత్తనాలను నాటారు. మంచిగా మొలచిన పత్తి మొక్కలకు ఇటీవలే గొర్రు కొట్టించారు. ఈక్రమంలో శుక్రవారం రాత్రి కొందరు వ్యక్తులు అక్రమంగా పంటపొలంలో చొరబడి గడ్డి మందు పిచికారి చేశారు. ఆదివారం పసిరిక వం టలకు పోయిన కొందరు రైతులు చూసి సమాచారం ఇవ్వగా వెళ్లి చూస్తే పం టంతా పసుపు రంగులో మారి ఎండిపోయింది. ఈవిషయంలో భూమి రైతు కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈవిషయమై చేను రైతు పోలీ సులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

రూ.40లక్షలతో ఉర్సు స్మశానవాటిక అభివృద్ధి పనులు


కార్పొరేటర్ పోశాల పద్మస్వామి



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 41వ డివిజన్ లోని ఉర్సు స్మశానవాటిక అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ స్వామిగౌడ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి డివిజన్ అభివృద్ధికి నోచుకోలేదని గత పాలకులు అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహించారన్నారు. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎల క్షన్‌లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సమయంలో స్థానిక ప్రజలు, రజక నాయిబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, గంగపుత్ర, గౌడ, నాయిబ్రాహ్మణ, కమ్మరి కులస్తులు స్మశాన వాటికను అభివృద్ధి పరచాలని కోరారని ప్రజలు, కుల సం ఘాలకు ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకున్నన్నారు. స్థానిక ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధా రాణి తో చర్చలు జరిపి సుమారు రూ.40 లక్షల బడ్జెట్ కేటాయించి మోడల్ స్మశానవాటికకు నామకరణం చేసి ఈరోజు కొబ్బరికాయ కొట్టి స్మశానవాటిక అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో బత్తిని హరి, మోహన్, పల్లె రవి, దాసి రాందేవ్, కొండమీది రాజన్ బాబు, అడ్డూరి రాజు, గోపు సాగర్ , గోపు కనకయ్య, కోడూరి ధర్మరాజు, వనపర్తి నరేష్, ఎలగంటి రాము, మంద సతీష్, కొండమీది సతీష్, కొండమీది సంపత్, తదితరులు పాల్గొన్నారు.

తేనటీగల దాడిలో.. వ్యక్తి చికిత్స పొందుతూ దుర్మరణం



నవతెలంగాణ-ఖానాపురం

రైతు తన వ్యవసాయ భూములలో ఉన్న తుమ్మ చెట్టు నరుకుతుండగా తేనెటీగల దాడి చేసి మరణించిన ఘటన మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై పిట్టల తిరుపతి అందించిన వివరాల ప్రకారం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన పెండ్లి భిక్షం తండ్రి మల్లయ్య (63) గురువారం రోజు మధ్యాహ్నం తన వ్యవసాయ పనుల ని మిత్తం వాడుకునే నాగలి కర్రు కోసం తుమ్మ చెట్టును కోస్తుండగా ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేయగా స్పృహ కోల్పోయాడు. గమనించిన కుటుంబీకులు వెం టనే నర్సంపేట లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఎంజిఎంకు తరలించగా ఆదివారం చికిత్స పొందుతూ మరణించాడు. మతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారని తెలి పారు. కుమారుడు పెండ్లి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ద ర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ప్రధానికి స్వాగతం పలకడం పూర్వజన్మ సుకృతం



నవతెలంగాణ-శాయంపేట

వరంగల్‌లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన బిజెపి విజయ సంకల్పసభకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ వరంగల్ పట్టణంలోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రధానికి తాను స్వాగతం పలకడం తన పూర్వజన్మ సుకృతమని మండలంలోని తహరాపూర్ గ్రామసర్పంచ్ తాడికొండ మౌనిక రవికిరణ్ తెలిపారు. . ఈఅవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర నాయకులకు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్, బీజేపీ తెలంగాణా రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి సత్యపాల్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నల్ల లాజర్‌పై చర్యలు తీసుకోవాలి : సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.కనకారెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల, పటేల్ గూడెం గ్రామ శివారులో సర్వేనెంబర్ 464, 465, 466లలో గత డిసెంబర్ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం జరిగింది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి నెల్లుట్ల గ్రామానికి చెందిన నల్ల లాజర్ మరో 20 మంది కలిసి వచ్చి కత్తులు, గొడ్డళ్లు, కర్రలతో దాడిచేసి మిమ్ములను ఇక్కడ గుడిసెలు ఎవరు వేయమన్నారని బండ బూతులు తిడుతూ కత్తితో నరుకుతామని బెదిరించి గుడిసెలను తగలబెట్టగా సామాన్లు కాలిపోవడం జరిగింది. ఆదివారం కాలిపోయిన గుడిసెలు సీపీఎం బృందం సందర్శించి పరిశీలించారు. దౌర్జన్యం చేసి జెండాలు తగలబెట్టిన నల్ల లాజర్,అతని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలు సమీకరించి నల్ల లాజరు చేస్తున్న దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్, మండల నాయకులు టి.దేవదానం, గోసంగి శంకరయ్య, రాపోల సమ్మయ్య, చింతల ఎల్లయ్య, పాలమాకుల రవి, కదారి శ్రీనివాస్, గుగ్గిళ్ళ సుధాకర్, పెంతల రాజు, రమేష్, తాళ్లపల్లి వెంకటమ్మ, కుమ్మరి కుంట్ల పోచమ్మ, నల్ల ఉమా, కర్రె నరేష్, గారే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్‌తో అధిక దిగుబడులు

నవతెలంగాణ-లింగాలఘనపురం



ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చు అని టిఎస్ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ జిల్లా ఇంఛార్జి రామ కృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని కళ్లెం గ్రామంలో ఆయిల్ పామ్ పంటపై గిరిబాబు ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ కృష్ణ పాల్గొని మాట్లాడారు. ఇతర దేశాల నుండి పామాయిల్‌ను దిగుమతి తగ్గించి, మన దగ్గరే పామాయిల్‌ను ఉత్పత్తి చేసి, రైతులకు ఆర్థిక అభివృద్ధి చేయడానికి ఈ పథకం అమలుచేస్తుందని చెప్పారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏట వెంకటేశ్వర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఇసుక దందా

వాల్టా చట్టానికి తూట్లు - ఇసుక అక్రమ రవాణా



నవతెలంగాణ-నరసింహులపేట

మండలంలోని రామన్నగూడెం, జయపురం, కౌంసల్యదేవిపల్లి గ్రామాలలో ఆకేరు వాగు నుండి ఇసుక అక్రమ రవాణా మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతున్నది. అక్రమార్కులు వాగును తవ్వేస్తున్నారు. ప్రకృతి సంపదను కొల్లగొడుతూ సామాన్యులకు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతులు లేకుండా వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ ఈ అక్రమ దందాకు తెరలేపారు. నిత్యం ట్రాక్టర్లలో సుమారు 10 నుండి 15 ఇసుక ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. అంతేకాకుండా దీంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. వద్దని వాదించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారు. ఇంతా జరుగుతున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వాల్టా చట్టానికి తూట్లు..

వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ యథేచ్ఛగా సాగు భూములు, ఆకేరువాగును ఇసుకాసురులు తోడేస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిరోజు ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్నారు. రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది.ఆయాగ్రామాల రైతులు బోర్లుఎండిపోతున్నాయి. ఇసుకను తవ్వవద్దు అని ప్రాదేయపడితే వారిపై దాడులకు పాల్పడుతున్నట్లు వాపోయారు. రాజకీయ నాయకులు, అధికారుల అండ తోనే ఇసుకమాఫియా చెలరేగిపోతున్నదని, వారిపై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ ప్రజలు, పలువురు కోరుతున్నారు.

నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

కాంగ్రెస్ మండలాధ్యక్షులు రమేష్



నవతెలంగాణ-నరసింహులపేట

డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్ అత్యధిక మెజారిటీతో గెలుస్తారని నరసింహులపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు జీనుకల రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఖమ్మంలోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం మండల కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాక డోర్నకల్ నియోజకవర్గంలో మరింత బలం చేకూరిందని వారన్నారు. నరసింహులపేట మండల కేంద్రంపై ఎమ్మెల్యే రెడ్యానాయక్ నిర్లక్ష్యం చూపుతున్నారని ఈ నిర్లక్ష్య ధోరణి వీడాలని మండల కేంద్రం అభివృద్ధిపై దృష్టిపెట్టాలన్నారు. మండలంలోని అనేక గ్రామాలలో సమస్యలు ఉన్నాయని సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యాత్రల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల అధ్యక్షులు బట్టు నాయక్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి హరికృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ మరిపెడ అధ్యక్షుడు రాజశేఖర్, డిసిసి మెంబర్ లింగారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దాస్రు నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుడగాని వెంకన్న గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, మండల సీనియర్ నాయకులు పెద్దనాగారం సర్పంచ్ సోమిరెడ్డి, అల్వాల శ్రీనివాస్, ఎర్ర నాగి రమేష్, జైపాల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శేరి రామకృష్ణ, పల్లెల శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సతీష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం శ్రీకాంత్, వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు ఐలయ్య, మల్లయ్య, ఉప్పలయ్య, రామకృష్ణ, మధుకర్ రెడ్డి, మధు, నరేష్, రమేష్, రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ఇంటర్ కాలేజ్ ఏర్పాటు చేయాలి

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్

నవతెలంగాణ-నరసింహులపేట

మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ ప్రభుత్వ కాలేజీని ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని 22 గ్రామపంచాయతీ పరిధిలోని మండల కేంద్రంలో ప్రభుత్వ కాలేజీ లేకపోవడం సిగ్గుచేటని, మండల కేంద్రం నుంచి సుమారు 30 కిలోమీటర్ల దూరం కావడంతో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు తొర్రూర్, నెల్లికుదురు, మరిపెడ పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ బస్సులు నడపటం లేనందున ఉదయం 10 గంటల దాకా ఆటో కోసం వేసి చూడవలసి వస్తుంది ఒక ఆటో కదలాలంటే మినిమం పదిమంది ఉంటే తప్ప ఆటో కదిలే పరిస్థితి లేదన్నారు. వివిధ గ్రామాల నుంచి పోయే విద్యార్థులకు బస్సులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలో ఇంటర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మండల కేంద్రం దత్తత తీసుకున్న కూడా అభివృద్ధి శూన్యమని ఆయన పేర్కొన్నారు.

మడిపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని మడిపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా వెన్నెం సోమిరెడ్డి, ఉపాధ్యక్షులుగా జక్కా రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వల్లంల వెంకటేశ్వర్లు యాదవ్, కార్య నిర్వాహణ అధ్యక్షులుగా కొండం ఉపేందర్ రెడ్డి, కార్యదర్శులుగా బానోత్ దేవేందర్ నాయక్, దాసరి శ్రీను, కోశాధికారిగా చల్ల యాదిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా చల్ల మీనారెడ్డి, కమ్మగాని వెంకన్న గౌడ్, చల్ల రవీందర్ రెడ్డి,వెన్నం అశోక్ రెడ్డి, కేతిరెడ్డి రాం రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్నం సోమిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హాయంలోనే పేద ప్రజలకు న్యాయం జరిగిందన్నారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికునిలా కృషి చేయాలని కోరారు.

రైతుబంధు పోర్టల్‌లో రైతుల పేర్లు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని సమస్త పోడు భూముల పట్టాలు అందుకున్న రైతులు రైతు బంధు పోర్టల్‌లో రైతుల పేర్లు ఆన్లైన్ అప్డేషన్ చేయుటకు రేపటికి ఆఖరి తేదీ కావున డాక్యుమెంట్స్ ఇవ్వని రైతులందరూ తమ తమ క్లస్టర్లో వ్యవసాయ విస్తరణ అధికారులకు అంద చేయాలని మండల వ్యవసాయ అధికారి రాంజీ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్ కాపీ, రైతు పాస్ బుక్ జిరాక్స్ కాపీ వ్యవసాయ విస్తరణ అధికారులకుగానీ లేదా బయ్యారం మండలంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలోగానీ సమర్పించాలన్నారు.

డాక్యుమెంట్స్ ఇవ్వని రైతులకు రైతుబంధు డబ్బులు తమ రైతుల ఆకౌంట్లో జమ కావని, కావున మండలంలోని అన్ని గ్రామాల్లో కలిపి ఇంకా 154 మంది రైతులు డాకుమెంట్స్ ఇవ్వలేదని ఆదివారం కంబాలపల్లి, రెడ్యాతండా, చర్లపల్లి, భీమ్లా తండా, జగత్రావుపేట, కంబాలపల్లి, కొత్తూరు, నారాయణపురం, రెండేళ్ల గడ్డ గ్రామాల్లో పర్యటించి డాక్యుమెంట్స్ ఇవ్వని రైతులకు ఇవ్వవలసిందిగా చెప్పడం జరిగింది. అప్పటికి అప్పుడు కొంతమంది రైతులు కూడా డాక్యుమెంట్స్ ఇవ్వడం జరిగినదని, రేపే ఆఖరి రోజు అనగా 10-07-2023 నాడు మిగతా రైతులందరూ డాక్యుమెంట్స్ సమర్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

నాలుగవ రోజుకు చేరిన సమ్మె





నవతెలంగాణ-బయ్యారం

జీపీ కార్మికుల 4వ రోజు సమ్మెకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బిళ్ళ కంటి సూర్యం, ములుకూరి విజయ్‌కుమార్, ఆదిశేషులు, స్వామి,వెంకన్న, వెంకట్ రెడ్డి, రాంబాబు, కోటయ్య, చంద్రకళ, హేమలత, రాంబాయి మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్‌సి నిర్ణయించిన మినిమం బేసిక్ 19,000 వేతనంగా చెల్లించాలని, ప్రమాదం జరిగి మరణించిన కార్మికుని కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని, పంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలు చేయాలి, జిఓ నెం 51ను సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఆదివారాలు, పండగ సెలవులు, జాతీయ అంతర్జాతీయ సెలవులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో కార్మికుల కీలకపాత్ర

లింగాలఘనపురం : గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ పారిశుద్య కార్మికుల పాత్ర కీలకమని 9 ఏళ్ల తెలంగాణ పాలనలో వారి సమస్యలను గాలికి వదిలేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె నాలుగవ రోజుకు చేరింది. ఈ సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటించినది అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వెనుకబడిన వర్గాల ప్రజలే పారిశుద్య కార్మికుల పనిచేస్తున్నారని పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా పాలక ప్రభుత్వాలు శ్రమదోపిడికి పాల్పడుతున్నారని అన్నారు.వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ప్రస్తుతం ఎన్నికలు జరగనున్నాయని కార్మికులు ఐక్యతగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను ఉధృతంగా చేపట్టాలన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో సీపీఎం నాయకులు రమేష్, దేవదానం, సమ్మయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఆరోగ్య బాధ్యత ప్రభుత్వ డాక్టర్లదే

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రిఅహల్య

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత



నవతెలంగాణ-జనగామ

కుక్కల దాడిలో గాయాలైన మేడ రేణుక ఆరోగ్య బాధిత ప్రభుత్వ డాక్టర్లదేనని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత స్పష్టం చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జనగామ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో కుక్కల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న సింగరాజుపల్లి గ్రామానికి చెందిన మేడ రేణుకనుఆసుపత్రిలో సందర్శించి పరామర్శించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఈర్రి అహల్య కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత మాట్లాడుతూ కుక్కల దాడికి గురైె జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల ఆరవ తేదీ నుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మేడ రేణుకకి జనగామ ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యంగా వైద్యం అందిస్తున్నారని ఆరోపించారు.తీవ్రంగా గాయాల పాలైన బాధితురాలకీ సరైన ట్రీట్మెంట్ అందజేయక ఆరోగ్యం దెబ్బతింటుందని, ఈ విషయం వారి కుటుంబ సభ్యులుశనివారం డాక్టర్ స్వరూప్‌ను అడిగితే పేషంట్ల పైన పేషెంట్ బాధితుల పైన డాక్టర్ దాడి చేసిన పద్ధతి సరియైనది కాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఒక వూపు చెబుతుంటే జనగామ ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందక రోగులు జ్వర పీడితులు ఇబ్బంది పడుతూ ప్రవేట్ ఆసుపత్రులకు పోయి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గవర్నమెంట్ ఆసుపత్రికి వచ్చేవారు ముఖ్యంగా దళితులు గిరిజనులు పేదలు, మైనారిటీలు బలహీన వర్గాల వారు చికిత్స కోసం వస్తారన్నారు. రోగులు, ప్రమాద బాధితులు ఆస్పత్రికి వస్తే వారిని అక్కున చేర్చుకుని వారికి మెరుగైన వైద్యం సూచనలు సలహాలు అందించాల్సిన డాక్టర్లు వైద్య సిబ్బంది ఓపిక కోల్పోయి బాధితుల కుటుంబాలపై దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై వైద్య ఆరోగ్య మంత్రి హరీష్ రావు స్పందించి డాక్టర్ సస్పెండ్ చేయడం అభినందనీయమన్నారు. అలాగే ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చూడాలని జనగామ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఐద్వా నాయకురాలు మోకు భవాని, కొండ వరలక్ష్మి, విజయ, అనిత, కెవిపిఎస్ నాయకులు గడ్డం చంద్రకళ, రమేష్, చిలువేరు ఉపేందర్ పాల్గొన్నారు.



సీఎం సహాయనిధితో పేదలకు మేలు

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీఎం సహాయనిధి పేదప్రజల ఆరోగ్యరీత్యా మేలు చేస్తుందని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో నమిలిగొండ గ్రామానికి చెందిన కోల రాజు అనారోగ్య నిమిత్తం చికిత్స పొందగా, మహిళా అధ్యక్షురాలు పెద్దపూండ్ర స్వాతి శ్రీనివాస్‌రెడ్డి చొరవతో సీఎం ఆర్ఎఫ్ ద్వారా రూ. 10వేల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న వారు, చికిత్స పేరుతో అప్పుల ఊబిలో కూరుకుపోకుండా, సీఎం సహాయనిధి ఆర్థిక భరోసానిస్తుందన్నారు. సీఎం సహాయనిధితో ఎంతోమంది తమ ప్రాణాలను కాపాడుకోగలుగుతున్నారన్నారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పెద్దపూండ్ర స్వాతి శ్రీనివాస్ రెడ్డి, నియోజక వర్గ యూత్ ఇంచార్జీ మారేపల్లి ప్రసాద్, యూత్ అధికార ప్రతినిధి ఆకారపు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి : యుఎస్‌పీసీ డిమాండ్

నవతెలంగాణ-జనగామ



ఉద్యోగులపాలిట శాపంగా పరిణమించిన కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుఎస్‌పీపీ స్టీరింగ్ కమిటీ నాయకులు చంద్రశేఖర్ రావు,లక్ష్మయ్య, యాదయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) సమావేశంలో ఈనెల 23న హైదరాబాదులో నిర్వహించు రాష్ట్రస్థాయి ఐక్య సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల భావిజీవితానికి గుది బండగా తయారైన ఎన్‌పిసిను తొలగించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి కేంద్ర,రాష్ట్ర ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటైన జాయింట్ ఫోరమ్ ఫర్ రెస్టరేషన్ ఆఫ్ ఓపిఎస్ ఈ నెల 23వ తేదీన హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఐక్య సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూఎస్‌పిసి భాగస్వామ్య సంఘాలైన టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్,డిటిఎఫ్, ఎస్సీ,ఎస్టీ యూఎస్ బాధ్యులు ఆకుల శ్రీనివాస రావు, శాడ రవి, గూడెల్లి కృష్ణ, అంకూషావలి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ బోనాలు

నవతెలంగాణ-పెద్దవంగర



ఆషాడం మాసాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో ఆదివారం బోనాల సందడి నెలకొంది. గ్రామంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమంలో పోలేరమ్మకు గ్రామస్తులు, విశ్వబ్రాహ్మణులు, భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ల మధ్య నత్యాలు చేస్తూ గ్రామ పురవీధుల గుండా బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

ఘనంగా ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గార్ల



ములుగు ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలను మండలంలోని సీతంపేట గ్రామంలో ఇల్లందు నియోజకవర్గ మహిళ నాయకురాలు,ఎంపిటీసి గుండెబోయిన నాగమణి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ఎమ్మెల్యే సీతక్క కరోనా కష్ట కాలంలోను ప్రాణాలకు తెగించి పేద ప్రజల కోసం ఎంతో శ్రమించారు.ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఉన్న ఎమ్మెల్యే సీతక్క నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి యువత పూనెం రాంబాబు, వెంకటరమణ, కబ్బాకుల రమేష్, చీమల మనోజ్, వాసం రామకృష్ణ, అరవింద్, కళ్యాణి, సాంబశివరావు, నవీన్, శంకర్, చీమల ప్రసాద్, ఎద్దు వెంకన్న, పాష, మధు, మహేష్, అబ్బమ్మ, దుర్గారావు, వీరన్న, సాయి, అభి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఏలో 23 వ ర్యాంక్ సాధించిన సాత్విక్

నవతెలంగాణ-పాలకుర్తి



కేంద్ర ప్రభుత్వ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన 9వ తరగతి ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలలో పాలకుర్తి మండలం లక్ష్మినారాయణపురం గ్రామానికి చెందిన బండిపెల్లి స్వాతిక్ ఆల్ ఇండియా 23వ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా సుధా టెక్నో స్కూల్ డైరెక్టర్ రాపాక విజయ్ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆల్ ఇండియా ప్రకటించిన 23 వ ర్యాంక్ సాధించిన బండిపెల్లి స్వాతిక్‌ను అభినందించి మాట్లాడా రు. దేశంలోనే అత్యుత్తమ స్కూల్‌లో స్వాతిక్ పై చదువులు చదువుకోడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కలిపిస్తుందనీ తెలిపారు. ఈ సందర్భంగా స్వాతిక్‌ను పలువు రు ప్రజాప్రతినిధులు అభినందించారు.

వర్షాలు పడాలని కప్పతల్లి ఆట

నవతెలంగాణ-కొత్తగూడ



వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని వేడుకుంటూ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలకేంద్రంలోని మైలారం తండా గ్రామంలో ఆదివారం గ్రామస్తులు, చిన్నారులు కలిసి రోకలి బండకు ఒక కొత్త గుడ్డలో కప్పను కట్టి దాని రోకలి బండ మధ్యలో వేలాడదీసి పసుపు కుంకుమలతో అలంకరించి ఊరేగించారు. వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పోసిన పంట నార్లు ఎండిపోతున్నాయని ఆవేదనతో తమ సంస్కృతి సాంప్రదాయాల నడుమ కప్పతల్లి ఆట ఆడారు. ప్రతి ఇంటి నుండి బిందెలో నీళ్లు తెచ్చి పూజలు నిర్వహించారు.

కులవృత్తుల వారికి ఆర్థిక సాయం అందించాలి

విశ్వబ్రాహ్మణ సంఘం మండల గౌరవ అధ్యక్షులు కొమురోజు సోమన్న

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ కులవృత్తుల వారికి ఇస్తానన్న ఆర్థిక సాయం అర్హులైన వారందరికీ అందించాలని మండల విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు సోమన్న డిమాండ్ చేశారు. ఆదివారం వారు పాలకుర్తి మండల కేంద్రంలో మాట్లాడుతూ వివిధ ఉత్పత్తి రంగాలలో బీసీ కులాలు మాత్రమే ఆధారపడి జీవిస్తున్నాయని వారన్నారు. ముఖ్యంగా విశ్వబ్రాహ్మణులుగా పిలవడే పంచ బ్రాహ్మణులు మానవ మనుగడకు పునాదిరాళ్ల వంటి వారని వారు పేర్కొన్నారు. వ్యవసాయంతో పాటు వివిధ బీసీ కులాలకు కావలసిన ముడి సరుకుల తయారీ విశ్వబ్రాహ్మణులు తయారు చేస్తారని వారన్నారు. బట్టలు నేయడానికి మగ్గము, కుండల తయారీకి సారే, ఇంటి నిర్మాణానికి కావలసిన వివిధ విడిభాగాలు కూడ విశ్వబ్రాహ్మణులపైనే ఆధారపడేవలసి ఉంటుందని అన్నారు. ఇంత కీలక భూమిక పోషిస్తున్న విశ్వబ్రాహ్మణులతో పాటు అర్హులైనవృత్తి వివిధ కులాలందరి కూడా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆర్థిక సాయం అందించాలని వారు డిమాండ్ చేశారు.

ఉద్యోగుల పదవీ విరమణ సహజం : సర్పంచ్‌లు



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఉద్యోగుల పదవీ విరమణ సహజమని పదవి విరమణ పొందిన తర్వాత శేష జీవితం సంతోషంగా గడపాలని సర్పంచులు శివరాత్రి కవిత నూకల నవ్వేలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీనిధి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆర్టీసీ వరంగల్ రీజియన్ అకౌంట్ సెక్షన్ రీజినల్ అధికారి పదవీ విరమణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పురపు శ్రీనివాసరెడ్డి, బాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శివరాత్రి రాజనర్సు,నూకల నర్సిరెడ్డి, సోమిరెడ్డి,లక్ష్మయ్య పిడుగు మహేష్, మలిపెద్ది యాకయ్య,పలువురు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం : సర్పంచ్




నవతెలంగాణ-చిన్నగూడూరు

గ్రామాల అభివద్దే ప్రభుత్వ ధ్యేయం అని సర్పంచ్ సలీమా గంగన్న, బీఆర్ఎస్ మండల నాయకులు మూల మురళీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సహకారంతో గ్రామంలో అంతర్గత రోడ్లన్నీ పూర్తిగా చేపట్టామన్నారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడ నీటి నిలువ లేకుండా దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిరంతరం పాటించడంతోనే ఆరోగ్య గ్రామాలుగా రూపుదిద్దుకున్నాయన్నారు. మూడోసారి కూడా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేసీఆర్ సీఎంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మమతా శ్రీను, పార్టీ అధ్యక్షులు ఐలయ్య, వార్డు సభ్యులు యాకన్న, వెంకటమ్మ, మల్లయ్య, యూత్ మండల అధ్యక్షులు దుండి మురళి, మండల నాయకులు గంధసిరి వెంకన్న, మంగ్యా నాయక్ పాల్గొన్నారు.

యువత ఉపాధి ఎంచుకోవడం సంతోషకరం

వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్



నవతెలంగాణ-నెల్లికుదురు

యువకులు ఏదో ఒకటి ఉపాధి అవకాశం ఉపాధించుకొని మంచి మార్గంలో నడవడం సంతోషకరమని నెల్లికుదురు మండల వైస్ ఎంపీపీ జల వెంకటేష్, గ్రామ సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని విగ్నేశ్వర కూల్ డ్రింక్స్ ఏజెన్సీ షాపును వ్యాపారవేత్త వేముల బాబ్జితో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఉన్నత చదువు చదివి ఖాళీగా ఉండకుండా ఉపాధి కోసం ప్రయత్నించాలన్నారు. కూల్డ్రింక్స్ ఏజెన్సీ షాపును ఎంచుకొని తోటి వారికి ఆదర్శంగా నిలిచినందుకు అతనిని అభినందించారు. ఉద్యోగ అవకాశాలు లేని వారు ఇబ్బందులు పడకుండా ఏదో ఒకటి ఎంచుకొని సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సుమలత, మురళి, యాసం రమేష్, దాసరి ప్రకాష్, అనిల్, ప్రొప్రైటర్ గాజుల నవీన్ కావ్య శ్రీ, గాజుల యాదమ్మ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కేజీకేఎస్ ధర్నాను విజయవంతం చేయాలి

రాష్ట్ర అధ్యక్షుడు బాల్నె వెంకటమల్లయ్య గౌడ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూలై 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నె వెంకటమల్లయ్య పిలుపు నిచ్చారు. నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసి కుల వృత్తిదారులకు ప్రభుత్వం ఇస్తామన్న లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని గీతా కార్మికులందరికీ ఇవ్వాలన్నారు. సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి గీతా కార్మికునికి మోటార్ బైకులు, సేఫ్టీ మోకులు ఇవ్వాలని పేర్కొన్నారు. గీతా కార్మికులందరికీ సాధారణ మరణాలకు రూ.5 లక్షలు వచ్చే విధంగా గీతన్న బీమా పథకం అమలు చేసి, ఎక్స్‌గ్రేషియా 10 లక్షల రూపాయలకు పెంచాలని కోరారు. సొసైటీలకు 5 ఎకరాల భూమి కేటాయించి కల్లుకు మార్కెట్, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు ప్రభుత్వం 5వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాల్లో కల్లుగీత కార్మిక కుటుంబాలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అర్చక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసిన డీవీఆర్ శర్మ

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అర్చకుల సమస్యలను పరిష్కరించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని ఆదివారం ఆయన స్వగృహంలో కలిసి అర్చక ఉద్యోగుల సమస్యలు విన్నవించిన్నట్లు అర్చక జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 3 నెలల వేతనాలు త్వరగా చెల్లించాలని, ప్రతీ నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, అదే విధంగా గత నెలలో అర్చక ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో వనపర్తిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విన్నవించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయ్యాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్ కుమార్‌కు ఫోన్‌లో వేతన చెల్లింపులు,అదే విధంగా ముఖ్యమంత్రికి అర్చకుల సమస్యలపై అందచేసిన వినతిని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చీఫ్ సెక్రటరీ శాంత కుమారి అడిగిన వివరాలు త్వరగా సిద్ధం చేసి సంబంధిత అధికారులతో, అర్చక, ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాడ్‌బండ్ దేవాలయ అర్చకులు జయకృష్ణ శర్మ, రమణ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్స్‌కు స్వాగతం



నవతెలంగాణ-కాజీపేట

రైల్వే పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2023 పోటీలు ఈనెల 4 నుండి 7వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రం కాశీపూర్‌లో జరగగా కాజీపేట సబ్ డివిజన్‌కు చెందిన రైల్వే ట్రాక్ ఉమెన్ సిహెచ్.మమతతో పాటు రమ్యకృష్ణ, ఆశీక, విజయవాడ, గుంటూరు డివిజన్‌కు చెందిన పవర్ లిఫ్టర్లు పోటీలలో 63 కేజీల క్యాటగిరి విభాగంలో పాల్గొని న్యూఢిల్లీ నుండి హైదరాబాద్ వెళ్లే తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలులో ఆదివారం కాజీపేట జంక్షన్‌కు చేరుకున్న సందర్భంగా రైల్వే పవర్ లిఫ్టర్లకు కాజీపేటకి చెందిన నేషనల్ పవర్ లిఫ్టర్ కోచ్ ఎండి. జాఫర్ ఘన స్వాగతం పలికారు.

పంచాయతీ సిబ్బందిపై బెదిరింపులు ఆపండి

సమ్మె డిమాండ్లను పరిష్కరించండి

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లోనాలుగవ రోజు నిరువధిక సమ్మె కొనసాగింది. సమ్మెలో చాగంటి వెంకటయ్య రాష్ట్ర జేఏసీ కన్వీనర్ హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు రెండు రోజులు సమ్మె చేయగానే ప్రభుత్వం మాపై తీవ్ర ఒత్తిడి చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ కొత్త కార్మికులను పెట్టడానికి ఉత్తర్వులు జారీ చేయడం, సిబ్బందిని ఇబ్బంది పెట్టడం ఇది చాలా దారుణమని వెంటనే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

జాతీయ విద్యార్థి దినోత్సవం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా భీమారం నుండి కాకతీయ యూనివర్సిటీ వరకు విద్యార్థులతో ఘనంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ ముగించుకున్న అనంతరం కాకతీయ యూనివర్సిటీలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాచర్ల రాంబాబు జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించిన వెంటనే ఢిల్లీ యూనివర్సిటీలో పురుడు పోసుకున్న ఏబీవీపీ నేడు ఎంతో మంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలను తయారు చేసింది. ఆనాటి నుండి ఈనాడు వరకు విద్యార్థి సమస్యల మీద జాతీయ పునర్నిర్మాణం కోసం పనిచేసే ఏకైక విద్యార్థి పరిషత్ ఏబీవీపీ అని అన్నారు జ్ఞానం శీలం ఏకత అనే మూడు పదాలు వేదాలుగా మలుచుకొని, ఈదేశంలో విద్యారంగ సమస్యలపై అనుక్షణం పోరాటం చేస్తూ సమస్యను పరిష్కరించడంలో ఏబీవీపీ పాత్ర ఎంతో గొప్పది మరియు విద్యార్థి శక్తి జాతీయ శక్తి అని ఈ దేశంలో ముందుకు పోయేది విద్యార్థి పరిషత్ అని అన్నారు. అదేవిధంగా ఈదేశ భవిష్యత్తు కోసం అనుక్షణం పోరాటం చేస్తూ ఈ దేశంలోని అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఏబీవీపీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఏబీవీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాత ప్రైవేట్ భవనంలో హాస్టల్..

భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థులు



నవతెలంగాణ-చెన్నారావుపేట

పాత ప్రైవేటు భవనంలో సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులు పాములు, తేళ్లు, రాత్రిళ్ళు గబ్బిలాలతో భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య డివిజన్ కార్యదర్శి మర్త నాగరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుగ్గొండి మండలానికి చెందిన సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌ను నియోజకవర్గంలో ఎక్కడ సరియైన వసతులు లేక ప్రజా ప్రతినిధులు కమిషన్లకు కక్కుర్తి పడి చెన్నారావుపేట మండలంలో పాడు బడ్డ ప్రైవేటు భవనంలో పాములు, తేళ్లు, రాత్రిళ్ళు గబ్బిలాలతో హాస్టల్ మధ్యలోనే చెత్త కుప్పల తోటి విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతూ, బిక్కు బిక్కుమంటూ చదువుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఓ ప్రైవేట్ పాఠశాల బాత్‌రూం సెప్టిక్‌ట్యాంకు హాస్టల్ చుట్టుపక్కల ఓపెన్ డ్రైనేజ్ ఉండడంతో, పందుల స్వైర విహారంతో విద్యార్థులు అన్నం తినే సమయానికి దుర్వాసన వెదజల్లుతుండడంతో పిల్లలు అన్నం తినడానికి భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం హాస్టల్‌కు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం మెయిన్ రోడ్డు నుండి హాస్టల్‌కి వెళ్లే దారి బురదమయం, పందుల గుంపుతో దుర్వాసన దర్శనం ఇవ్వడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారన్నారు. ఇన్ని సమస్యలను స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తక్షణమే స్పందించి పరిష్కరించాలని, లేకుంటే కొత్త భవనాలు నిర్మించి హాస్టల్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. లేనియెడల హాస్టల్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు శ్యామ్, వంశీ, బిందు. రవీందర్. పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-మట్టెవాడ

పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని సదుద్దేశంతో వైద్యుల సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించటం జరిగిందని బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు బొట్ల కార్తీక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ చీఫ్ ఆదేశానుసారం డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేదలకు సేవలు అందించాలనే సదుద్దేశ్యంతో డాక్టర్. భగీరథ్, డా.మేఘన వైద్య బృందం ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా మండిబజార్ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండె స్పెషలిస్ట్(కార్డియాలాజిస్ట్), ఈసీజీ, బిపి, షుగర్ ఇతర హెల్త్ సమస్యలకు దాదాపు 200 మంది పేద ప్రజలకు చికిత్స, చెకప్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బహుజన్ సమాజ్ పార్టీ , వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్‌తో కలిసి పాల్గొన్న ఆయన ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన డాక్టర్స్ బృందానికి శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పార్టీ తరఫున వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అందరినీ సమీకరించి ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం అయ్యేలా చూసిన పార్టీ తూర్పు ఇన్‌ఛార్జ్ జన్ను భరత్ ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు బీఎస్‌పీ. శ్రేణులు, జన్ను అనిల్, వరంగల్ ఆర్గనైజేషన్ సెక్రెట రీ, వనం మహేందర్ వరంగల్ ఈసీ మెంబర్, సోమలక్ష్మి వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్, ఎండీ రఫీ తూర్పు నియోజకవర్గ కోశాధికారి, వరంగల్ తూర్పు నాయకులు సిరిమెళ్ళ రాజేష్, పోలెపాక లోకేష్, మంద వినయ్ కుమార్, ఎండీ గౌస్ పాష, డివిజన్ అధ్యక్షులు కుతాటి సాయి, జన్ను దినాకర్‌లు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



నవతెలంగాణ- చెన్నారావుపేట

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘం జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బుదాసి అశోక్ డిమాండ్ చేశారు. జీపి కార్మికుల సమ్మె రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం కూడా కొనసాగింది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులను ఉద్దేశించి అశోక్ మాట్లాడారు. జీవో 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కంచెదూడయ్య, ఉపాధ్యక్షుడు గార్లపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి కుసుమ సురేష్, అశోకు , రవి, తిరుపతి, కళ్యాణ్ ,శ్రీను దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నిలిచిన పారిశుధ్య పనులు





పొంచి ఉన్న వ్యాధుల ముప్పు

నవతెలంగాణ-దుగ్గొండి

తెల్లవారుజామున చీకటిలో మేల్కొని, గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని శుభ్రం చేస్తున్నారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరించి ఊరు అవతల డంపింగ్ యార్డుకు చేరవేసి, స్వచ్ఛతలో భాగస్వాములు అవుతున్నారు. దాహార్తిని తీర్చడానికి నిత్య అవసరాలకు ఉపయోగపడేటట్లు గ్రామాల్లోకి నీటిని వదులుతున్నారు. పైపులైన్లు సక్రమంగా లేకుంటే మరమ్మత్తులు చేస్తున్నారు. వీధులు చీకటిమయమైతే స్తంభాలు ఎక్కి వీధి దీపాలు అమర్చి, వెలుగు వచ్చే పని చేస్తున్నారు. పచ్చదనం పరిశుభ్రతలో భాగస్వాములై చెట్లకు నీరు అందిస్తున్నారు. కరోనాను సైతం లెక్కచేయకుండా గ్రామాల ప్రతి పనిలో పాల్గొన్నారు. ఎండ, వాన, చలి లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట చేపట్టారు. మండలంలోని 34 పంచాయితీల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులు సమ్మెలోకి దిగారు. వేతనాలు పెంచడంతోపాటు, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ గురువారం నుంచి సమ్మె చేపట్టారు. మండల కేంద్రాల వద్ద సామూహిక నిరాహార దీక్షలు చేస్తున్నారు. కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి సమ్మెకు దిగడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇళ్లల్లో చెత్తాచెదారం పేరుకుపోయాయి. వీధుల్లో చెత్త కుప్పలు కుప్పలుగా ఉన్నాయి. వర్షాకాలం కావడంతో గ్రామాల్లో పరిశుద్ధ పనులు నిలిచిపోవడం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతారు. వర్షాలు కురుస్తున్న సమయంలో కార్మికులు సమ్మె చేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ తరుణంలో పారిశుద్ధ్య నిర్వహణ పాలకులకు, అధికారులకు సవాల్‌గా మారనుంది.

పంచాయతీ కార్మికుల ప్రధాన డిమాండ్లు

ఉద్యోగాలను క్రమబద్ధీకరించి ప్రత్యేక బడ్జెట్ నుంచి వేతనాలు చెల్లించాలి. పీఆర్‌సీలో నిర్ణయించిన కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలి. కారోబార్, బిల్ కలెక్టర్ లందరినీ సహాయ కార్యదర్శిగా నియమించాలి. విధుల్లో ఉన్న సిబ్బంది మరణిస్తే వారి కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలి. మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలి.ఆదాయం ఉన్న పంచాయతీల్లో వేతనాల పెంపునకు అనుమతి ఇవ్వాలి.

వేతనాలు సరిపోవడం లేదు



ముస్కు రాజు గిర్నిబావి,

పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు

ప్రస్తుతం అందిస్తున్న రూ.9500 వేతనం సరిపోవడం లేదు. కుటుంబపోషణ భారంగా మారింది. మా శ్రమకు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. సమస్యలు పరిష్కరించాలని ఎప్పటినుంచో కోరుతున్నాం. పాలకులు మాపట్ల శ్రద్ధ వహించడం లేదు. తప్పని పరిస్థితుల్లో సమ్మె చేస్తున్నాం.

మైనర్లకు మద్యం అమ్మకాలు

చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అమ్మకాలు

నిబంధన పాటించని నిర్వాహకులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని శ్రీనివాస, పార్కు లేన్, ఉప్పరపల్లి ఆదర్శ వైన్స్ నిర్వాహకులు మైనర్లకు మద్యం ఇష్టారాజ్యంగా అమ్మకాలు నిర్వహిస్తున్న వైన్‌షాపు నిర్వాహకుల తీరు మైనర్లకు మద్యం అమ్మడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా మద్యం షాప్ నిర్వాహకులు మైనర్లను మద్యానికి బానిసలుగా ప్రోత్సహిస్తూ విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తున్నారు. ఈవిషయంపై అబ్కారీ శాఖ అధికారుల దృష్టికి పలుమార్లు వచ్చిన పట్టించుకోకపోవడం గమనార్హం.. శ్రీనివాస వైన్స్ ,పార్కులేన్ వైన్స్‌లో మైనర్లకు మద్యం అమ్ముట చట్టారీత్యా నేరం అనే హెచ్చరిక బోర్డు లేకుండానే విచ్చలవిడిగా మైనర్ బాలురకు మద్యం అమ్ముతున్న వైనం మండలంలో చుట్టుపక్కల ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతుంది. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా రోడ్లకు ఇరువైపులా చెట్ల కింద, ఏకంగా వైన్ షాపుల్లోనే కూర్చొని యువత మద్యానికి బానిసై చదువుకోక పిల్లల భవిష్యత్తు మత్తు మాయలో నలిగిపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు.



గ్రామాల్లో పల్లెల్లో ఎటుచూసినా గాని త్రాగడానికి నీరు దొరకడం లేదు గాని మద్యం మాత్రం ఏరులై పారుతున్న ఉదాంతం. రాష్ట్రాన్ని దేశాన్ని తీర్చిదిద్దే పౌరులు మద్యానికి బానిసలై పక్కదారులు పడుతున్న అబ్కారి అధికారులు ఎట్టించుకోని అధికార యంత్రాంగం ఆయా అధికారులు ఈషాపులపై ప్రత్యేక దృష్టి సారించి మద్యం షాపులపై నిఘా పెట్టాలని, మాబతుకులు ఎలాగో మద్యం వలన సర్వనాశనం అయినాయని మా పిల్లల భవిష్యత్తును కాపాడండని ప్రజలు కోరుతున్నారు.

వైన్‌షాపుల్లో నిల్.. బెల్ట్ షాపుల్లో ఫుల్..

నిద్ర మత్తులో ఎక్సైజ్‌శాఖ అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాల్లో జోరుగా బెల్ట్ షాపుల దందా కొనసాగుతోంది. ఈమద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. రోజురోజుకీ ఊరూరా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో సామాన్య ప్రజలు పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ, కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. పర్వతగిరి మండలంలోని చాలా గ్రామాలలో బెల్టు షాపుల దందా మూడుపువ్వులు ఆరుకాయలుగా తయారైంది. ఈదందా దర్జాగా సాగుతున్న అధికారులు మామూళ్ల మత్తులో పడి నాకెందులే అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఈతంతు కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు, అటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల పరిధిలో సుమారు 6 వైన్ షాపులు కొనసాగుతున్నాయి.

సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని, ప్రతి నెల ముడుపులు అందడంతో వారు బెల్టు షాపులపై దృష్టి సారించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇవి కాకుండా బయట ఎక్కడపడితే అక్కడ మద్యం విక్రయించరాదని ఆదేశాలున్నాయి. అయినా ఆనిబంధనలు నిర్వాహకులు పాటించడంలేదని, దీంతో మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్టు షాపులు అందుబాటులో ఉండడంతో పొద్దంతా కష్టపడి పనిచేసి సంపాదించిన కూలి డబ్బులతో మద్యం తాగుతూ సంసారాలను పాడు చేసుకుంటున్నారు. ప్రాణాలను సైతం వదులు కుంటున్నారని, పొద్దంత సంపాధించిన సంపాదన మద్యానికి ఖర్చు చేస్తుండడంతో వారి కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. మద్యానికి బానిసలైన కొందరు ఏ పని చేయకుండా ఉదయాన్నే బెల్టుషాపులకు చేరుకొని, ఉద్దెర పెట్టి అప్పుల పాలవుతున్నారు.

మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్న బెల్టుషాపులు

మద్యం ధరలకు అడ్డూ అదుపు లేకుండా పోయాయి. దీంతో ప్రజారోగ్యానికి చిల్లు పడుతోంది. బెల్టుషాపుల్లో ప్రతి క్వార్టర్‌కు రూ.20 నుంచి రూ.40 వరకు, ఒక్కో బీరు సీసా మీద రూ.30 నుండి రూ.50 అదనంగా తీసుకుంటున్నారని ఆరోపణలున్నాయి. గ్రామాల్లో చీఫ్ లిక్కర్ విక్రయాలు బాగా పెరిగాయి, వాటిలో కూడా కల్తీ మద్యం కలుపుతూ ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నారని, అయినా తాగడం తప్పడం లేదని మద్యం ప్రియులు అంటున్నారు.

పేరుకే కిరాణ దుకాణం తీరా చూస్తే లోన అది బెల్ట్ షాపే

అనేక మంది పేరుకు కిరాణ దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో బహిరంగంగానే బెల్టు షాపులు నిర్వహిస్తుండటం, రాత్రయితే అక్కడ పండుగ వాతావరణంలా కనపడుతూ చుట్టుపక్కల ఉన్న ఇండ్లవాసులకు కూడ ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంకా గ్రామం లోపలికి వెళ్తే కిరాణ దుకాణాల్లో సొంత ఇళ్లల్లో పెద్దపెద్ద ఫ్రిడ్జ్‌లు పెట్టుకొని మరీ విక్రయిస్తుండడం చాలా ఉన్నాయి. మద్యం మత్తులో అక్కడే ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ, అర్ధరాత్రి వరకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు అరోపిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో కిరాణ దుకాణాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తూ, జనాల దగ్గర బాగానే డబ్బులు సంపాదిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో కల్తీ మద్యం తెప్పించి అమ్ముతూ, జనాల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇంచుమించూ ప్రతి గ్రామంలో మద్యం దుకాణాలు వెలిసి, ఊరంతా ఏరులై పారుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. బెల్టు షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో జోగుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో ఎన్ని బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు? అనే పూర్తి సమాచారం ఎక్సైజ్ అధికారుల వద్ద ఉన్నా ఇప్పటి వరకు ఏబెల్టు షాపుపై దాడులు చేసిన దాఖలాలు లేవని, గుడుంబా స్థావరాలపై దాడులు మాత్రం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-కాజీపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న కార్మిక విధానాలను ఎండగడుతూ 2004 నుండి అమలైన నూతన పెన్షన్ విధానాన్ని రద్దుకు, పాత పెన్షన్ విధానం అమలుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఏకం కావాలని ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ కార్యదర్శి, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శి సిహెచ్ శంకర్రావు అన్నారు. కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్ నందు జాయింట్ ఫోరం ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓపిఎస్ జిల్లాస్థాయి ఐక్య సదస్సు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి పిల్లలమర్రి రవీందర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిహెచ్ శంకర్రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని, 2004 నుండి అమలైన నూతన పెన్షన్ విధానాన్ని రద్దుకై, పాత పెన్షన్ విధానం అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఏకం చేస్తూ కార్మిక సదస్సులను నిర్వహిస్తామన్నారు. జూలై 23న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర వ్యాప్త సదస్సును పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు, ఆగస్టు 10న ఢిల్లీ పార్లమెంట్ ముట్టడికై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున సంఘటితమై పోరాడాలన్నారు. ఈ సమావేశంలో జోనల్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్, ఓబీసీ జోనల్ అధ్యక్షులు సంతోష్, కాజీపేట్ ఆల్ బ్రాంచెస్ కో ఆర్డినేటర్ నాయిని సదానందం, టీఎస్ యుటిఎఫ్ హనంకొండ జిల్లా అధ్యక్షులు ఎం.సదశివారెడ్డి, కార్యదర్శి పెం డెం రాజు , వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటి కాయల కుమార్, కార్యదర్శి బద్దం వెంకట్ రెడ్డి, టిపి టిఎఫ్ ఉమ్మడి జిల్లాల నాయకులు, రాష్ట్ర కార్య దర్శి



రావుల రమేష్, కే.భోగేశ్వర్, ముత్యాల రఘుపతి, గొదిశాల సత్యనారాయణ, మనోజ్ గౌడ్, డిటీఎఫ్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాసరెడ్డి, తంగేళ్ల సుదర్శన్, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబెర్ శ్రీనివాస్, కాజిపేట్ రైల్వే ఆల్ బ్రాంచెస్ కార్యదర్శులు, చైర్మన్లు పాక వేదప్రకాష్, సాయి కుమార్, రాజేందర్, సమ్మయ్య, సదా శివరెడ్డి, ఇబ్రహీం, వరంగల్ బ్రాంచ్ నాయకులు అహ్మద్, ఓబీసీ నాయకులు ఆంజనేయులు, రమేష్, యూనియన్ కార్యకర్తలు ఎస్కే.జానీ మియా, రాజు, గిరిమిట్ల రాజేశ్వర్‌రావు, అనిల్, తిరుపతి, శ్రీనివాస్, యూత్ సభ్యులు రవికిరణ్, నరేష్‌యాదవ్, రోహిత్, రఫీ, సుభాని, ప్రవీణ్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గట్లకానిపర్తిలో మహంకాళి బోనాలు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో జరిగే శ్రీమహంకాళి మాత బోనాలు ఉత్సవాలను ఆదివారం ప్రజలంతా అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని శాకాంబరీ అలంకరణ చేశారు. మహారాష్ట్రలోని చంద్రాపూర్, తెలంగాణా రాష్ట్రంలో సికింద్రాబాద్ తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో గట్లకానిపర్తిలో మహంకాళీ మాత బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య తెలిపారు. గ్రామ మహిళలందరూ బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, ఉపసర్పంచ్ సురేష్, ఎంపిటిసి బత్తిని రజినిసత్యనారాయణ, ఆలయకమిటి చైర్మన్ బొమ్మకంటి పోశాలు, వైస్‌చైర్మన్ బొమ్మకంటి శ్రీకాంత్, ఆలయపూజారి గూడా వాసు దేవ మూర్తి, రాఘవేంద్రశర్మ, బొమ్మకంటి రాజేందర్, ఆనందం,సంపత్, నరేష్, రాజేందర్, కక్కెర్ల భరత్ కుసుమ రాంబాబు, మురళిలు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

స్పౌజ్ బదిలీలు చేపట్టాలి

జూలై 10న చలో ఇందిరా పార్క్

స్పౌజ్ ఫోరమ్ హనుమకొండ, వరంగల్ బాధ్యులు కందగట్ల సురేష్

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

తెలంగాణ రాష్ట్రంలోని 13 జిల్లాలలో నిలిచిపోయిన టీచర్ దంపతుల స్పౌజ్ బదిలీలు నిర్వహించాలని కోరుతూ జులై 10వ తేదీన హైదరాబాద్‌లో చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తున్నట్లు స్పౌజ్ ఫోరం హనుమకొండ వరంగల్ జిల్లాల బాధ్యులు కందగట్ల సురేష్ తెలిపారు. శనివారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ స్పౌజ్ బదిలీల ధర్నాలలో టీచర్లు పిల్లలతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొంటారని పేర్కొన్నారు. సాంకేతిక సమస్యల సాకుతో 13 జిల్లాలలో స్పౌజ్ బదిలీలను పూర్తి చేయలేదని, దీని కారణంగా భార్య ఒక జిల్లాలో భర్త మరో జిల్లాలో విధులు నిర్వహిస్తూ 18 నెలలుగా స్పౌజ్ ఉపాధ్యాయులు నరకయాతన అనుభవిస్తున్న తమకు ఎదురుచూపులే మిగిలాయని ఇకనైనా ప్రభుత్వము ఈవిషయంలో ముగింపు పలకాలని వారు కోరారు. ఈవిషయమై గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, వివిధ రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులకు విన్నవించినా కనికరం చూపలేదని తక్షణమే స్పౌజ్ బదిలీలు నిర్వహించి భార్యాభర్తలు ఒకే చోట పని చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని, 13 జిల్లాల నుండి ఆవేదన సభగా పిలవబడే ఈ మహాధర్నాకు భారీ ఎత్తున బాధిత మిత్రులు, తల్లితండ్రులు, పిల్లలతో కలిసి రావాలని వారు కోరారు. ఈసమావేశంలో స్పౌజ్ ఉమ్మడి జిల్లాల బాధ్యులు కందగట్ల సురేశ్, వ్యాంసాని వేణు, హసన్ అలీ, శ్రీనివాస్, నర్సయ్య, శ్రీనివాస స్వామి, శ్రీహరి,హేమలత, మంజుల, షబానా అంజూమ్, పద్మ సీత మొదలగు వారు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన కొల్లూరి యాకాంతం అకాల మరణం పొందగా ఆకుటుంబానికి ఓయూ జెఏసి ఛైర్మన్, ములుగు ఎమ్మెల్యే సీతక్క అనుచరుడు ఓరుగంటి కృష్ణ ఎమ్మెల్యే సీతక్క దృష్టికి తీసుకెళ్లగా వెంటనే బాధిత కుటుంబానికి ఆదివారం 5వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈకార్యక్రమంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ చింతనెక్కొండ గ్రామ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గురువారావు, కందికొండ దేవేందర్, చలపతి రావు, కొల్లూరి వెంకటేశ్వర్లు, కొల్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న...

సోమక్కకు ఎమ్మెల్సీ రవీందర్ రావు పరామర్శ



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లింగాల మల్లికార్జున్ మాతృమూర్తి లింగాల సోమక్క అనారోగ్యంతో బాధపడుతుందన్న విషయం తెలుసుకున్న నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కెళ్ళపల్లి రవీందర్రావు ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, ఓబీసీ సెల్ ఖానాపూర్ మండల అధ్యక్షులు వల్లేశ్రీనివాస్, ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి పొడుపుకంటి మధు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోన రవి గ్రామపార్టీ అధ్యక్షులు కొనుకటి రాజు, గాలి దేవేందర్, కొనుకటి రామ్‌రెడ్డి, అనుముల వెంకన్న, చేపూరి సత్యనారాయణ, కోరే రాజన్న, కోరే యాకన్న, ఫర్ష రవి తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించడంలో

రాష్ట్ర ప్రభుత్వ జాప్యం

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ ఏడాది ఎండాకాలం సీజన్ లో అకాలవర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అకాల వర్షాలతో మొక్కజొన్న ఇతరత్రా పంటలు చేతికొచ్చే సమయంలో ప్రకతి వైపరీత్యాల వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయని, దీంతో రైతుల పంటలకు ఎకరాకు రూ.పది వేల చొప్పున అందిస్తామని చెప్పి తీరా విస్మరించడం అనైతికతకు నిదర్శనమని విమర్శించారు. సీఎం కేసీఆర్ రైతులకు హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పంట నష్టపరిహారం చెల్లించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు మండల ప్రధానకార్యదర్శి బత్తిని దేవేందర్, నాయకులు సుధాకర్, రాజారాం, రాములు తదితరులు ఉన్నారు.



ఎల్.వి సెట్ మృత దేహానికి నివాలులర్పించిన బలరాం నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం పట్టణానికి చెందిన సీనియర్ వ్యాపారి లెంకలపల్లి వెంకటేశ్వర్లు తుదిశ్వాస విడిచిన విషయం తెలుసుకున్న మాజీ కేంద్రమంత్రి వర్యులు పోరిక బలరా నాయక్ వారి నివాసానికి చేరుకొని పార్థీవదేహానికి సందర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బలరాం నాయక్ మాట్లాడుతూ లెంకలపల్లి వెంకటేశ్వర్లు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి వెంట ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కురెల్లి సతీష్,నెల్లికుదురు మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు, దన్నసరి ఉప-సర్పంచ్ బానోత్ వెంకన్న,వార్డు సభ్యులు తరాల సుధాకర్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ ముజ్జు,మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు రఫీ ఖాన్,మండల సీనియర్ నాయకులు చందు నాయక్,ఎండి రషీద్ ఖాన్, రాంబాబు, నూరోద్దీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు బాధవత్ సుమన్,చింతల షశిధర్,అజిత్ రెడ్డి, సముద్రాల మహేష్,హరిక్రిష్ణ,తరుణ్,అఖిల్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఎడ్యానాయక్ పరామర్శ

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన కంచనపెల్లి బిక్షం రెండు రోజుల క్రితం మృతి చెందారు. ఆదివారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. పార్టీ కుటుంబానికి ఎల్లవేళలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు కొమురెల్లి, మల్లేష్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని నేలపోగుల గ్రామానికి చెందిన చిటురి ఎర్ర మల్లేష్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటూవారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యాన్ని అందించారు. వీరితోపాటు ఆకుల సత్తయ్య, కాలి అంజయ్య, సులుగూరి ఐలయ్య, కమ్మరి సత్తయ్య, గుగ్గిళ్ళ సత్తయ్య, గుగ్గిళ్ళ ఉప్పన్న, కందగట్ల భాస్కర్, యూత్ నాయకులు గైని ప్రవీణ్, గుగ్గిల ప్రభాకర్, ఆకుల సాయి, గొలనకొండ నాగరాజు, గుగ్గిళ్ళ సతీష్, గుగ్గిళ్ళ సాగర్, మైల రాజు, వడ్లకొండ శ్రీధర్, పన్నీరు అరుణ్, గైని నవీన్, పల్నాటి మహేందర్, వారి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రయ్య శర్మ పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు జలగం జంపయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి జంపయ్య ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జలగం బక్కమ్మ సోమయ్య, మాజీ వార్డు సభ్యులు చిలుక బిక్షం, సీనియర్ నాయకులు చిలుక సోమయ్య, చిలుక వెంకటయ్య, తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడు ఈదురు శ్రీను, గ్రామ యూత్ నాయకులు చిలుక సిద్దు, సుంకరి శ్రీను, చెరుకు పెద్ద యాకన్న, చెరుకు ప్రవీణ్, చెరుకు నవీన్, చెరుకు సంపత్, చిలుసాయి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి నివాళలర్పించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జిల్లా రైతు బంధు జనగామ జిల్లా కో ఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి తల్లి మరణించగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వారీ పార్థీవదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించినారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు చంద్ర రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, నాయకులు అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

పేదల కళ్ళలో ఆనందం కనిపిస్తుంది

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

డబుల్ గృహాలు పొందిన పేదల కళ్ళలో ఆనందం కనిపిస్తుందని ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని రామచంద్రపురం కాలనీలో ఇటీవల రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించిన 200 డబుల్ బెడ్ రూంలను ఆదివారం ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ అధికారులతో కలిసి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ప్రతి కుటుంబానికి వారికి కేటాయించిన ఇండ్లలో కలిసి వారికి నేనున్నానంటూ మరోసారి బరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం నేడు డబల్ బెడ్ రూంలను లబ్ధిదారులకు ఇచ్చామని ఇంకా కొన్ని నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయని అవి పూర్తి కాగానే వాటిని కూడా పేదలకు పంచుతామని ప్రతి పేదవాడికి



తప్పకుండా సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, మాది పేదల కోసం పని చేసే ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మర్నేని వెంకన్న, చిట్యాల జనార్దన్, గద్దె రవి, గోగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

వెళ్లిపోయిన ఆరుద్రకార్తె... కనిపించని ఆరుద్ర పురుగు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

జూన్ 22న ప్రవేశించిన ఆరుద్ర కార్తె వెళ్లిపోయి పునర్వసు కార్తి ప్రారంభమైనను ఆరుద్ర కార్తిలో కనిపించవలసిన ఆరుద్ర పురుగు కనిపించలేదు. ఏరువాక ప్రారంభంలో రైతులు దుక్కిలో నాగళ్ళతో విత్తనాలు వేస్తుంటే మృగశిర కార్తె అర్థ భాగం నుండి ఆరుద్ర కార్తితో పాటు పునర్వసు కార్తె అర్థ భాగం వరకు ఆరుద్ర పురుగు దుక్కులలో కనిపించేది. ముదురు ఎరుపు రంగులో ఉండే ఇట్టి పురుగు అది సున్నితంగా మెత్తదనంతో ఉండేది. మనిషి యొక్క చేయి స్పర్శ తగిలితే ముడుచుకునేది. ఇట్టి పురుగు విశేషంగా కనిపించినట్లయితే ఆ సంవత్సరం వర్షాలు బాగా పడతాయని రైతులు సంతోషపడేది. వాతావరణంలో సమతుల్యత లోపించడం, రైతులు పంట పొలాల్లో విషపూరితమైన పురుగు మందులు వాడడం వల్ల ప్రకతిలో ప్రతి సంవత్సరం సీజన్ వారిగా వచ్చే ఆరుద్ర పురుగు కనుమరుగైందని గ్రామాల్లో రైతులు చర్చించుకుంటున్నారు. ప్రతి సంవత్సరం సీజన్ వారీగా రావలసిన ఆరుద్ర పురుగు కనిపించకపోవడానికి గల కారణాలు తెలుసుకొనుటకు గాను వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మిని సంప్రదించగా సమాధానం రాలేదు. ఇదే సమయంలో సెల్ఫోన్ టవర్ల రేడియేషన్ వల్ల గతంలో విస్తతంగా పంట చేలపై విస్తృతంగా తిరగాడే రామచిలుకలు, కాకులు, గబ్బిలాల వంటి పక్షజాతులు రోజురోజుకు అంతరించిపోతున్నాయి. సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న శాస్త్రీయ ఆలోచనతో కూడిన పరిజ్ఞానం ప్రకతిలో పర్యావరణాన్ని కలుషితం వైపే నడిపిస్తున్నది. దీనిని అధిగమించుటకు పర్యావరణ శాస్త్రవేత్తలు సామాజిక వేతలు కషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది అని ప్రజల అభిప్రాయపడుతున్నారు.



అసౌకర్యాల సంత

షెడ్లు, మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయం లేక ఇక్కట్లు

పార్కింగ్ వసతి లేక ట్రాఫిక్ కష్టాలు

గోదాములు లేక వ్యాపారుల అవస్థలు

వానొస్తే ప్రాంగణం బురదమయం

లక్షల రూపాయలు నిధులు ఉన్న దుర్వినియోగం

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-నర్సింహులపేట

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన పశువుల సంత మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో ప్రతి శనివారం జరుగు సంతకు అనాది కాలం నుండి గొర్లు, మేకలు,పశువులు, నిత్యవసర వస్తువులు, కూరగాయలను చిరు వ్యాపారులు, రైతులు తీసుకొని వచ్చి సంతలో అమ్ముకొని వెళతారు. సంత వచ్చిందంటే నర్సింహులపేట గ్రామ ప్రజలే గాక ఇతర ప్రాంతాల వారు సరుకులు కొని తీసుకొని వెళతారు. రోజు రోజుకు రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి, మార్పు జరుగుతున్నప్పటికీ నర్సింహులపేట సంత మాత్రం ఏమాత్రం అభివృద్ధి చెందడం లేదు. సంతలో చిరు వ్యాపారులు, రైతుల వద్ద నుండి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేలం పాట పెట్టి కాంట్రాక్టర్లు డబ్బులు వసూలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామ పంచాయతీ డబ్బులు వసూలు చేస్తూ, పంచాయతీ నిధులు పుష్కలంగా పెరుగుతున్నప్పటికీ చిరు వ్యాపార, రైతుల బాగోగులు చూసే పరిస్థితి లేదని, కూరగాయలను, నిత్యవసర వస్తువులు రోడ్డు మీదనే పెట్టి అమ్ముకోవడం జరుగుతున్నదని, రోజు రోజుకు రోడ్లపై వాహనాల రద్దీ పెరగడం, రోడ్ల మీదనే సరుకులు పెట్టి అమ్ముకోవడం వల్ల సరుకులు కొనుక్కునే వారికి వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందిగా ఉందని గ్రామ ప్రజలు అంటున్నారు.చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి సంతలో స్థలం కేటాయించి వారికి తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వారికి కేటాయించడం వల్ల అమ్మకం దారులకు, కొనుగోలుదారులకు మేలు చేసిన వారవుతారని, వర్షం పడితే వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుందని, అంతా బురదమయమై సరుకులు కొనే పరిస్థితి కూడా ఉండదని వాసనతో కంపు కొడుతూ ఉండడంవల్ల గ్రామ ప్రజలు నిరుత్సాహానికిలోని విధిలేని పరిస్థితుల్లో సరుకులు కొనుక్కోవడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ



చిరు వ్యాపారులు, రైతుల నుండి 50 రూపాయల నుండి 100 రూపాయల వరకు రుసుము వసూలు చేస్తున్నప్పటికీ వారికి తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయకపోవడం విచారకరమని, ఇప్పటికైనా షెడ్లను ఏర్పాటుచేసి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని వినియోగదారులు, అమ్మకందారులు కోరుతున్నారు. గ్రామపంచాయతీ తక్షణమే బాధ్యత తీసుకొని తగిన ఏర్పాటు చేస్తారని మండల ప్రజలు కోరుతున్నారు. వెంకటేశ్వర స్వామి గుడికి పోయే దారిలో ప్రతి శనివారం భక్తులకు కూడా ఇబ్బంది పడుతున్నారని ఆ సంతలో భక్తులు పోవాలని అనుకుంటే గంటల పాటు వెయిటింగ్ చేయాల్సి వస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే రోడ్డు వెడెల్పు చేయాలని మండల ప్రజలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన వ్యాపారస్తులు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

టి-9 టికెట్ సేవలు సద్వినియోగం చేసుకోండి : డీఎం

నవతెలంగాణ-తొర్రూరు

మహిళలకు, సీనియర్ సిటిజనులకు టీ-9 టికెట్ ద్వారా ఆర్టీసీ పల్లె వెలుగు బస్సుల్లో 60 కిలోమీటర్ల వరకు ఒక ఎగువ, దిగువ ప్రయాణానికి కలిపి 100 రూపాయల ఛార్జితో ప్రయాణించే అవకాశం తెలంగాణ ఆర్టీసీ సంస్థ కల్పించిందని ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఆర్టిసి డిపో మేనేజర్ పరిమళ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ టీ-9 టికెట్ని తీసుకున్న ప్రయాణికులు గతంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటలుగా ఉన్న పరిమితి ఉండేదని, ప్రస్తుతం ఉదయం 9గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పెంచడం జరిగిందన్నారు. దిగువ ప్రయాణంలో పల్లెవెలుగు బస్సు లేని యెడల ఎక్స్‌ప్రెస్ బస్సు ఎక్కినట్లయితే 20 రూపాయల కాంబీ టికెట్‌తో అనుమతించనున్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు అందరూ సద్వినియోగం చేసుకొని ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేయగలరని ఆమె తెలిపారు.

విద్యుత్ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ఈనెల 11వ తేదీ మంగళవారం రోజున రైతులు, విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసే విద్యుత్ వినియోగదారుల సదస్సులో రైతులు, విద్యుత్ వినియోగదారులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎన్వి ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సర్వీస్‌ల మంజూరు, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, అదనపులోడు క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్చడం, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలైన వాటికి సంబంధించిన సమస్యలను విద్యుత్ వినోదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చని పేర్కొన్నారు. ఈ సదస్సుకు తప్పకుండా ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పిలుపు నిచ్చారు.